

2వ పేజీలో...

# అర్హులైన పేదలందరికీ ఇండ్ల పట్టాలు

167 మందికి పట్టాలు పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

మంగళవారం 09, మే 2023 | 16 పేజీలు













పదోన్నతులు రాక తల్లడిల్లుతున్న 2012బ్యాచ్

తొలినుండి పోలీస్‌శాఖను వీడని పదోన్నతుల చిక్కుముడి జాడ్యం

సమస్యపై స్పందించని ఉన్నతాధికారులు, ప్రభుత్వం

తమకు న్యాయం చేయాలంటున్న ఎస్ఐలు

# నష్టం చేసిన.. జోనల్ వ్యవస్థ

## కొంపముంచిన జివో 317

2వ పేజీలో...

మధిర, ప్రభాతవార్త

ఒకే సారి పోలీస్‌రిక్రూట్‌మెంట్‌లో చేరి శిక్షణ పూర్తిచేసి ఉద్యోగాల్లో చేరిన వారికి సర్వీస్ రూల్స్‌ప్రకారం పదోన్నతులతో పాటు ఇతర సౌకర్యాలు సమంగా అందాల్సి ఉంటుంది.. ఇతర శాఖలతో పోల్చితే అత్యవసర సర్వీస్ కింద ఉన్న పోలీస్‌శాఖలో ఈ విధానం తొలి నుండి లోపభూయిష్టంగానే అమలౌతోందన్న విమర్శ ఉంది. కానిస్టేబుల్ గా చేరిన వారు సర్వీస్ పూర్తయ్యే వరకు అదే ఉద్యోగంలో కొనసాగి ఉద్యోగ విరమణ చేసిన వారు కోకొల్లలు.. అయితే ప్రత్యేకరాష్ట్రం ఏర్పడక ముందు వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పోలీస్‌విభాగంలో సీనియా రిటీ, ఇతర

# పనుల్లో నిర్లక్ష్యం వహించి పూర్తి చేయని కాంట్రాక్టర్లపై చర్యలు తప్పవు

కలెక్టర్ అనుదీప్

16వ పేజీలో...














16వ పేజీలో...

రైతులతో సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

# అవి ముమ్మాటికి రాముడి భూములే..

-వాటిపై సర్వహక్కులు భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానానివే ..

-తక్షణమే ఆక్రమణలు తొలగించి దేవస్థానానికి స్వాధీనం చేయండి

-అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్ శివశ్రీనివాస్










# నష్టం చేసిన జోనల్ వ్యవస్థ

(మొదటి పేజీ తరువాయి..)

ప్రత్యేక అంశాలు, విధి నిర్వహణల్లో వారు చూపిన ప్రతిభల ఆధారంగా ప్రమోషన్ ప్రక్రియనుచేపట్టడం చేసేవారు. రాష్ట్రవిభజన తరువాత తెలంగాణ ప్రభుత్వం స్థానికత ఆధారంగా యువతకు ఉద్యోగఅవకాశాలు కల్పించాలన్న సంకల్పంతో కొత్త జోనల్ వ్యవస్థకు శ్రీకారం చుట్టింది. ఈమేరకు రాష్ట్రపతి 2018లో ఇచ్చిన ఉత్తర్వులలో ప్రత్యేకించి ఈప్రక్రియ కేవలం ఉద్యోగ నియామకాలకు సంబంధించి మాత్రమే అని చెప్పకున్నప్పటికీ సీనియారిటీకి, ప్రయోషన్‌లకు ప్రాతిపాదికతగా కూడా చూపకపోవడం గమనార్హం. పాత జోనల్‌లో బాగంగా వరంగల్ జోన్ లో జిల్లా వారిగా పోస్టుల వారిగా వేకేన్సీలు ఎక్కువగా ఉన్నప్పటికీ, తక్కువ జిల్లాలు ఉండడంతో నాడు రిక్రూట్‌మెంట్‌లలో తక్కువమందికే అవకాశాలు కల్పించడం జరిగేది. ఇదే విధానం 2012లో కూడా కొనసాగింది. వీరి కంటే ముందు 2009 బ్యాచ్‌లో కూడా హైదరాబాద్ జోన్‌లో 420మందిని, వరంగల్ జోన్‌లో 150మందిని ఎస్‌ఐలుగా రిక్రూట్‌చేస్తే, అదే క్రమం 2012లోకూడా కొనసాగడం గమనార్హం. అయితే గతంలో కొనసాగిన రీతిలో జోన్ విధానంలో ఎస్‌ఐ,సిఐలకు సీనియారిటీతో పాటు పదోన్నతులు కల్పించే వీలుండగా, అదేక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సీనియారిటీని ఆధారంగా డిఎస్పీ, ఆపై స్థానాలకు ప్రయోషన్‌ల నివేదికలను తయారుచేసేవారు. హైదరాబాద్ పరిధిలో హైదరాబాద్, సైబరాబాద్,రాచకొండ పోలీస్ కమీషనరేట్‌లు ఉండడంతో ఈజోన్‌లో పనిచేసిన ఎస్‌ఐలకు త్వరితగతిన ప్రమోషన్లు రావడం పరిపాటిగా సాగేది. ఇదిలా ఉండగా 2018లో విడుదలైన రాష్ట్రపతి ఉత్తర్వుల మేరకు ప్రభుత్వం గతంలో ఉన్న జోన్లను విభజించి మల్టీజోన్ 1,మల్టీజోన్2లను ఏర్పాటుచేసింది. పాత హైదరాబాద్ జోన్ పరిధిలో ఉన్న మెదక్,నిజామాబాద్,సిద్దిపేట్,కామారెడ్డి జిల్లాలను మల్టీజోన్1 పరిధిలోకి తీసుకురావడం జరిగింది. దీంతో హైదరాబాద్ జోన్‌లో విధులు నిర్వహిస్తున్న వారు స్థానికతకు విరుద్ధంగా మల్టీజోన్‌లోకి వచ్చిచేరి పదోన్నతులు పొందడంతో పాత జోన్ల కింద రిక్రూట్ అయి ప్రమోషన్ల కోసం వేచిచూస్తున్న వరంగల్ జోన్‌లోని 2012బ్యాచ్ ఎస్‌ఐలలో 149మందికి గాను 42మందికి సిఐలుగా 2021లో పదోన్నతులు రాగా మిగిలిన వారు ప్రమోషన్ ప్రక్రియలో వెనుకబడిపోయారు., వారు తమకు జరిగిన అన్యాయంపై పోలీస్‌శాఖ ఉన్నతాధికారులకు, ప్రభుత్వ పెద్దలను కలిసినా ఈ అంశంపై దృష్టిసారించకపోవడంతో తీవ్ర అందోళనలో ఉన్నారు. తోటోడు సిఐ, ఆపై ర్యాంకుకు చేరుకున్నా తామింకా కిందిస్థాయిలోనే ఉద్యోగాలు చేస్తూ మనోవేధనను అనుభవిస్తున్నామని 2009,2012 బ్యాచ్‌లకు చెందిన ఎస్‌ఐలు వాపోతున్నారు. దీనికి తోడు ఇంత జరిగినా కూడా హైదరాబాద్ జోన్ పరిధిలో 1995,1996 బ్యాచ్‌లలో రిక్రూట్ ఆయిన వారు కొందరు ఎసిపిలు,డిఎస్‌పిలుగా పనిచేస్తుండగా, అనేకమంది ఇంకా సిఐస్థాయి ర్యాంకులతోనే విధులు నిర్వహిస్తుండడం గుర్తించాల్సిన అంశం. ఉమ్మడిరాష్ట్రంగా ఉన్ననాటి నుండి కూడా పోలీస్‌శాఖలో ప్రమోషన్లు, సీనియారిటీ అంశాలు అయినవారికి కంచంలో కానివారికి ఇస్తర్లో అన్న రీతిలో కొనసాగుతున్న పరిస్థితికి తీసిపోని విధంగా వరంగల్‌జోన్ లో ఎస్‌ఐల పరిస్థితి మారింది. మెరుగైన శాస్త్రసాంకేతికతను వినియోగించుకుంటున్న పోలీస్‌శాఖ తన పరిధిలో పనిచేస్తున్న యంత్రాంగానికి సంబంధించిన జీతభత్యాలు, అలవెన్స్‌లు,సీనియారిటీ,ప్రమోషన్ల ప్రక్రియపై పారదర్శక విధానాలకు రూపకల్పన చేయకపోవడం శోచనీయమే. 2009,2012 బ్యాచ్ ఎస్‌ఐల విషయంలో జరిగిన లోపాలపై తక్షణమే చర్యలు తీసుకుని వారి న్యాయం చేయాలని,చట్టాన్ని అనుసరిస్తూ సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీస్‌శాఖ అధికారులు, వివిధ స్థాయిల్లోని సిబ్బందికి విధివిధాలకు అనుగునంగా కాలానుగునంగా అందాల్సిన ప్రోత్సాహక తోడ్పాటు(ఇంక్రిమెంట్)లు, సీనియారిటీ గణన, ప్రమోషన్‌ప్రక్రియలపై ప్రత్యేక దృష్టిసారించాలని ప్రభుత్వాన్ని, పోలీస్ అడ్మినిస్ట్రేషన్, రిక్రూట్‌మెంట్ వింగ్‌లను కోరుతున్నారు.

# అర్హులైన పేదలందరికీ ఇండ్ల పట్టాలు

**: మంత్రి పువ్వాడ**

**-167మందికి పట్టాలు పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ**



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

అర్హులైన ప్రతి పేదవారికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవోనెం.58, 59 ద్వారా ఇళ్ళ పట్టాలను పంపిణీ చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉంటున్న పేదలకు అక్కడే లబ్ధిదారులకు వారి పేరు మీదనే పట్టాలు ఇవ్వడం చారిత్రాత్మకమన్నరు. ఖమ్మం నగరం 2,3,4 అండ్ 8వ డివిజన్‌లో 45 మందికి, 9వ డివిజన్ శ్రీ లక్ష్మినగర్‌లో 122 మందికి మొత్తం 168 మంది పేద కుటుంబాలకు జీఓ నెం.58, 59 పట్టాలను మంత్రి పువ్వాడ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు మేలు చేసేందుకు తీసుకొచ్చిన జీఓ నెం.58, 59 పథకం కింద ఖమ్మం నగరంలో ప్రభుత్వ స్థలంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్న నివాసాలను వారికి పూర్తి హక్కు కల్పించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఖమ్మంలోనే మొదటిగా జీఓ నెం.58, 59 పథకం కింద పెద్ద ఎత్తున పట్టాలు సిద్ధం చేసి మునుపెన్నడూ లేని విధంగా ఈ పథకం ద్వారా శాశ్వత ఇళ్ళ పట్టాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. మీ పిల్లల భవిష్యత్ కోసం ప్రభుత్వం మీకు ఇస్తున్న ఆస్తి ఇది. మీ ఇంట్లో మీరు నిర్భయంగా బ్రతకొచ్చు. మీ కల మీ కోరిక ముఖ్యమంత్రి కేసీర్ నెరవేర్చారు అని అన్నారు. ఇప్పటికే అధికారులకు తగు ఆదేశాలు ఇవ్వడమైందని, పేదలు ధరకాస్తు చేసుకున్న వారికి కనీస అర్హతగా ఎలాంటి గుర్తింపు కార్డు ఉన్న వాటికి మంజూరు చేయాలని చెప్పామని అన్నారు. పేదలకు పూర్తి స్థాయిలో న్యాం జరగాలనే ఉద్దేశంలో మంత్రుల విజ్ఞప్తి మేరకు మే 31వ తేదీ వరక ఈ అవకాశాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ పెంచారని, ఇంకా దరఖాస్తు చేసుకోవాల్సిన వారు ఉంటే ఇప్పుడే దరకాస్తు చేసుకోవాలని కోరారు. కనీస ఆధారం ఉండి ఉన్న ప్రతి ఒక్కరికీ పట్టాలు అందిస్తామని మంత్రి స్పష్టం చేవారు. ఖమ్మం నగరంలోనే నిర్మించిన 2500 మందికి ఈ పథకం ద్వారా పట్టాలు ఇవ్వగలిగామని పేర్కొన్నారు. సొంత స్థలం కలిగిన వారికి రూ.3లక్షలు ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం తరుపున అందిస్తామని అన్నారు. పేదల పట్ల ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో వ్యవహరిస్తున్నదని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, ఎఎంసీ చైర్మన్ శ్వేత, ఆర్‌డిఓ రవీంద్రనాధ్, తహసిల్దార్ శైలజ, కార్పొరేటర్లు జాన్ భీ, దండా జ్యోతి రెడ్డి, నాయకులు ఇస్సాక్, భూక్యా బాషా, నాగుల్ మీరా, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణమ్మ టెక్నాలజీ సంస్థ యాజమాన్యంతో కలెక్టర్ ఒప్పందం

భువనగిరి, ప్రభాతవార్త :

యాదాద్రి భువనగిరి జిల్లాలో విద్యాశాఖకు టెక్నికల్ సపోర్ట్ చేయుటకు జీ.నారాయణమ్మ టెక్నాలజీ సంస్థల అధికారులతో కలెక్టర్ పమేలాసత్పత్తి ఎంవోయూ కుదుర్చుకున్నారు. సోమవారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హోల్‌లో నారాయణమ్మ టెక్నాలజీ సంస్థల చైర్మన్ శ్రీవిద్య అధికారులతో సమావేశమై సుదీర్ఘంగా టెక్నాలజీపై చర్చించారు. భవిత సెంటర్లలోని సీడబ్ల్యూఎస్ఎన్ పిల్లలకు ఉపయోగపడే కృత్యాలు, ఇంటర్మీడియట్ శాఖలోని టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్‌కు బేసిక్ కంప్యూటర్ ట్రైనింగ్ సోలార్ విద్యుత్‌ను వినియోగించుకోవడంపై అటల్ టింకరింగ్ ల్యాబ్స్ వాడకంపై రాబోయే విద్యా సంవత్సరంలో సంబంధిత పాఠశాలలో నిర్వహణ గురించి సమావేశంలో చర్చించారు. ఈ నెల 10 నుండి జిల్లాలో కంప్యూటర్ ట్రైనింగ్‌ను ప్రారంభించాలని జీఎన్ఐటీఎస్ వారిని కలెక్టర్ కోరారు. ఈ అవకాశాన్ని ఇంటర్మీడియట్ శాఖ అధికారులు సద్వినియోగం చేసుకోవాలని ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జీ.నారాయణమ్మ టెక్నాలజీ సంస్థల చైర్మన్ శ్రీవిద్య, వారి సంస్థల అధికారులచే యాదాద్రి జిల్లా కలెక్టర్ విద్యాశాఖకు టెక్నికల్ సపోర్ట్ చేయుటకు ఎంవోయూ కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పత్తి మాట్లాడుతూ .. వచ్చే బుధవారం జిల్లాలో కంప్యూటర్ ట్రైనింగ్‌ను మొదలు పెట్టాలని, జీఎన్ఐటీఎస్ వారికి సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ, ఇంటర్మీడియట్ శాఖ అధికారులను ఆదేశించారు.




# రక్తదానం .. ప్రాణదానం

**-యువత రక్తదానం చేయడానికి ముందుకు రావాలి**

**-పిలుపునిచ్చిన రెడ్‌క్రాస్ జిల్లా కన్వీనర్ డా.ఎస్.ఎల్.కాంతారావు**

**-ఘనంగా ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవంవేడుకలు**

భద్రాచలం ప్రభాతవార్త:

యువత రక్తదానం చేయడానికి ముందుకు రావాలని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా కన్వీనర్ డా.ఎస్.ఎల్.కాంతారావు యువతకు పిలుపునిచ్చారు. సోమవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం ఆధ్వర్యంలో ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ప్రజలందరూ మనస్ఫూర్తిగా అవసరమైనవారికి మానవతా దృక్పథంతో సేవలందించాలని, ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవం నిర్దేశించింది. ఈ కార్యక్రమంలో తాళ్లూరి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తాళ్లూరి పంచాకరయ్య ముఖ్యఅతిధిగా పాల్గొని క్షయవ్యాధితో బాధపడుతున్న 70 మందికి పౌష్టిక ఆహారం కిట్స్‌ను అందించారు. ఈ కార్యక్రమం నిర్వహించిన రెడ్‌క్రాస్ సొసైటీను అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్ఎల్ కాంతారావు మాట్లాడుతూ.. భద్రాచలం డివిజన్‌లో ఎక్కువ గర్భిణీ స్త్రీలు రక్తహీనతతో బాధపడుతున్నారని, తలసీమియా, సికెల్ సెల్ అనీమియా వ్యాధి గ్రస్తులు ఉన్నారని వారిని రక్షించుటకు ప్రజలందరూ రక్త దానంలో పాల్గొనాలని, రక్తపు నిలువలను మెరుగుపరచాలని కోరారు. భద్రాచలం రక్తనిధి కేంద్రాలలో రక్తం అధికంగా కొరత ఏర్పడిందని, యువత గతంలో కంటే ఇప్పుడు రక్తదానం చేయడంలో ఆసక్తి చూపడం లేదని, స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు రావడం లేదని, దీంతో రక్తకొరత ఏర్పడి ఇతర జిల్లాల నుండి అధికంగా రక్తదాన్ని దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. రక్తదానం ప్రాణదానం అని యువత, ప్రజలందరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా విశిష్ట సేవలు అందించిన వ్యక్తులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. తిప్పన సిద్ధులు సైకిన్ వెల్ఫేర్ డైరెక్టరేట్ మెంబర్‌గా ప్రభుత్వం ఎంపిక చేసినందుకు, డాక్టర్ జి.భూపతిరావు గౌరవ అధ్యక్షులు గ్రీన్ భద్రాద్రి బంగారు నంది అవార్డు పొందినందుకు, డి.భద్రయ్య ప్రిన్సిపాల్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ, వి.కామేశ్వరరావు అసిస్టెంట్ ప్రొఫెసర్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ దేశంలో సంయుక్తంగా గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ దేశంలో నాక్ అవార్డు ఎంపికైనందుకు బ్లడ్ డోనార్స్ ఆర్గనైజర్ కొప్పుల మురళి, ఎండి.జిందా. లోకేష్‌కుమార్, టిబి వ్యాధిని ఆరికట్టడంలో సేవలు అందించిన జే.సోమయ్య, ఎం.రాజు, ఏ.వెంకటేశ్వరరావు, టి.పద్మ, సయోగ్యం బాబురావులకు సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బాధ్యులు వై.సూర్యనారాయణ, డాక్టర్ భానుప్రసాద్, జి.రాజారెడ్డి, జేవీఎస్ చంద్రశేఖర్, డాక్టర్ నర్సింహారెడ్డి, లయన్ క్లబ్ ఆఫ్ భద్రాచలం అధ్యక్షులుఎం.పూర్ణాచందర్‌రావు పి.దేశప్ప, ఏ.సత్యనారాయణ, రవి, బాబు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన నృసింహుని తిరుకళ్యాణ మహోత్సవాలు

మఠంపల్లి మే 8 ప్రభాతవార్త

ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీలక్ష్మినరసింహస్వామి తిరుకళ్యాణ మహోత్సవాలు సోమవారం పవళింపు సేవకార్యక్రమంతో ఘనంగా ముగిసాయి. ఈనెల 3వ తేది నుండి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. సోమవారం ఉదయం ఆలయంలో స్వామివారికి ద్వాదశ సేవలు, శృంగారడోలోత్సవం (పవళింపుసేవ) కార్య క్రమాన్ని జాన్‌పాడ్ వాస్తవ్యులు కీ.శే.నెల్లూరి సైదయ్యగారిచే నిర్మాణం గావించబడిన అద్దాల మండపంలో వారి కుటుంబ సభ్యలచే పవళింపు సేవ కార్య క్రమాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు జరిగాయి. ఉత్సవాల ముగింపు సందర్భంగా పవళింపు సేవా కార్య క్రమాలు జరిపించేందుకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్ పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠినచర్యలు: ఎంవిఐ శంకర్‌నాయక్

వైరా, మే08,(ప్రభాతవార్త): ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ రాష్ట్రంలోకి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఇసుక లారీలపై కఠినచర్యలు, భారీ జరిమానాలు తప్పవని వైరా మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ బాదావత్ శంకర్‌నాయక్ అన్నారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రా నుండి తెలంగాణలోకి అనుమతి పత్రాలు లేకుండా ఇసుక రవాణా చేస్తున్నారని, ఆదివారం రాత్రి బోనకల్ చెక్‌పోస్ట్ వద్ద ఇసుక అక్రమ





రవాణా చేస్తున్న వారిపై స్పెషల్ డ్రైవ్‌లో ఆంధ్రాకు చెందిన 5 ఇసుక లారీలను సీజ్ చేసినట్లు తెలిపారు. ఒక్కో లారీకి లక్ష రూపాయలు జరిమానా విధించారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వాహనాలను అని రకాల అనుమతి పత్రాలు ఉండాలని, లేనిపక్షంలో కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# చీఫ్ మినిస్టర్స్ కప్ క్రీడా పోటీలకు పకడ్బంధీగా ఏర్పాట్లు చేయాలి: అదనపు కలెక్టర్

*-15 నుండి 17 వరకు మండల స్థాయిలో-22 నుండి 24 వరకు జిల్లా స్థాయిలో -28 నుండి 31 వరకు రాష్ట్రస్థాయిలో క్రీడా పోటీలు*
*-మండల స్థాయిలో 5, జిల్లా స్థాయిలో 11, రాష్ట్ర స్థాయిలో 18 క్రీడలలో పోటీలు నిర్వహణ-క్రీడాకారుల ఎంపిక, నిర్వహణకు మండల, జిల్లాస్థాయి కమిటీల ఏర్పాటు*

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ : స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించే చీఫ్ మినిస్టర్స్ కప్ 2023 క్రీడా పోటీలకు పకడ్బంధీ ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో చీఫ్ మినిస్టర్స్ కప్ 2023 క్రీడా పోటీల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా స్థాయిలో ఏర్పాటుచేసిన కమిటి సభ్యులు, వివిధ శాఖల అధికారులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సమీక్షించి సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మొట్టమొదటిసారిగా మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో క్రీడాకారులలో ప్రతిభను వెలికి తీసేందుకు ఈనెల 15 నుండి పురుషులు, మహిళలకు నిర్వహించే ఈ క్రీడా పోటీలను విజయవంతం చేసేందుకు జిల్లా మండల స్థాయి ఏర్పాటు చేసిన కమిటీలు అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈనెల 15 నుండి 17వ తేది వరకు మండల స్థాయి పోటీలు ఈనెల 22 నుండి 24వ తేది వరకు జిల్లా స్థాయి పోటీలు, ఈనెల 28 నుండి 31 వరకు రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించబడతాయని తెలిపారు. మండల స్థాయిలో ఖోఖో, అథ్లెటిక్స్, వాలిబాల్, కబడ్డీ, ఫుట్‌బాల్ 5క్రీడలలో,జిల్లా స్థాయిలో ఖోఖో, అథ్లెటిక్స్, వాలిబాల్, కబడ్డీ, ఫుట్‌బాల్, బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, బాక్సింగ్,హ్యాండ్ బాల్, స్విమ్మింగ్, రెజ్లింగ్‌వంటి 11క్రీడలలో,రాష్ట్ర స్థాయిలో 18 క్రీడలలో నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. మండల స్థాయి కమిటీలో చైర్మన్‌గా ఎంపిపి సభ్యులుగా జెడ్పిటిసి తహసీల్దార్, ఎంఈఓ, పోలీస్ సబ్ ఇన్స్‌పెక్టర్, మున్సిపల్ కమీషనర్,పిడి/పి.ఈటిలు, మెంబర్ కన్వీనర్‌గా ఎంపిడిఓలు ఉంటారని తెలిపారు. జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా జిల్లా ఎస్.పి. వైస్ చైర్మన్‌గా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కో వైస్



చైర్మన్‌గా, జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్ కన్వీనర్‌గా జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు, కార్యదర్శి జిల్లా విద్యాధికారి పరిశ్రమల శాఖ,జి.యం,మున్సిపల్ కమీషనర్, జెడ్పిటిసి ఈఓ గృహ నిర్మాణశాఖ పిడి/డిపిఆర్ఓ సభ్యులుగా ఉంటారని తెలిపారు. ఇందులో పాల్గొనదలచిన వారి వయస్సు 15 నుండి 36 సంవత్సరాల మధ్య ఉన్నవారిని మాత్రమే గుర్తించాలనే నిబంధనలు ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. క్రీడలను నిర్వహించడానికి జిల్లాలోని తెలంగాణ క్రీడా ప్రాంగణాలతో పాటు గురుకులాలు, కెజిబివి, సంక్షేమ పాఠశాలలు, వసతి గృహాలోని క్రీడా మైదానాలను సిద్ధం చేయాలన్నారు. క్రీడలను సజావుగా నిర్వహించడానికి పిఈటీలను నియమించాలని క్రీడలు పురుషులు, మహిళలకు నిర్వహిస్తున్నందున మహిళా అధికారులను మహిళా పిఈటీలను కూడా నియమించాలని సూచించారు. ఎటువంటి సంఘటనలకు తావు లేకుండా సజావుగా క్రీడలు నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లను చేపట్టాలని, ఇందుకొరకు అధికారులను, ప్రజాప్రతినిధులు కలిసి సభ్యులుగా జిల్లా, మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర స్థాయిలో యువజన, క్రీడల శాఖ మంత్రి చైర్మన్‌గా, స్పోర్ట్స్ అథారిటీ తెలంగాణ చైర్మన్ కో చైర్మన్‌గా యూత్ అడ్వాన్స్ టూరిజం, కల్చర్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వైస్ చైర్మన్‌గా, వివిధ హోదా గల శాఖాల అధికారులు సభ్యులుగా ఉంటారని ఆమె తెలిపారు. మండల స్థాయిలో క్రీడాకారులను గుర్తించి పోటీలను నిర్వహించాలని గెలుపొందిన వారిని జిల్లా స్థాయికి పంపించాలని తెలిపారు. జిల్లా స్థాయిలో ఆడి గెలుపొందిన వారిని రాష్ట్ర స్థాయికి పంపించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఆడి గెలుపొందిన వారిని వ్యక్తిగత, జట్టుగా బంగారు, రజత, కాంస్య, మూడు పతకాలు, నగదు బహుమతులను ప్రధానం చేస్తారని తెలిపారు. వ్యక్తిగత ఆటలలో భాగంగా మొదటి బహుమతి గోల్డ్ (20వేల) రెండవ బహుమతి సిల్వర్ (15వేలు), మూడవ బహుమతి కాంస్య పతకం(10వేలు) బహుకరించబడుతుందన్నారు. జట్టుగా ఆడే ఆటలలో భాగంగా మొదటి బహుమతిగా లక్ష, రెండవ బహుమతిగా రూ.75వేలు, మూడవ బహుమతిగా రూ.50వేలు బహుకరించబడుతాయని తెలిపారు. అనంతరం క్రీడలను నిర్వహించడానికి మండల,జిల్లాస్థాయిలో సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశాలను నిర్వహించి ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వాతావరణంలో ఏర్పడుతున్న మార్పులకు అనుగుణంగా క్రీడలను నిర్వహించే చోట మెడికల్ క్యాంపులను నిర్వహించాలని మంచినీరు ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి మండలంలోని అధికారులకు అవగాహన కలిగించేలా ఎంపిడిఓలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి వివరించాలని జెడ్పి సిఈఓకు ఆమె సూచించారు. ఈ సమావేశంలో జెడ్పి సిఈఓ ప్రేమకరణ్ రెడ్డి, పరిశ్రమల శాఖ పిడి రాజ్‌కుమార్, జిల్లా యువజన క్రీడల అధికారి మక్బూల్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు భయాందోళన చెందొద్దు

## ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీలో కలెక్టర్ శివలింగయ్య



ప్రభాతవార్త ప్రతినిధి, మే8, జనగామ : రైతులు ఎవరు భయాందోళనకు గురికావొద్దని కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య తెలిపారు. సోమవారం స్టేషన్‌ఘన్‌పూర్ నమిలిగొండ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈమేరకు కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు ధాన్యం సేకరణ వివరాలను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న ధాన్యం మొత్తం ప్రభుత్వం కొనుగోలు చేయడం జరుగుతుందని, రైతులు ఆందోళన చెందొద్దని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎక్కడైన రైతులకు ఇబ్బందులు ఉంటే వెంటనే కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించాలన్నారు. అనంతరం ఆర్డివో కార్యాలయంలో సమావేశం నిర్వహించి కొనుగోలు ప్రాంతాల్లో అధికంగా ధాన్యం నిలువలు లేకుండా చూడాల్సిన భాధ్యత అధికారులపై ఉందని అధికారులు అప్రమత్తంగా ఉంటూ రైతులకు సమస్యలు లేకుండా చూడాలని ఆదేశించారు. మండలంలోని డబుల్ బెడ్ రూమ్‌ల నిర్మాణంతో పాటు పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణవేణి, డీఆర్‌డీవో రామ్‌రెడ్డి, డీసీవో కిరణ్‌కుమార్, డీసీఎస్‌వో రోజారాణీ,సీవీల్‌సప్లై డీఎం సంధ్యారాణీ, తదితరులు ఉన్నారు.

# నేరాలు-దారుణాలు

## సిపిఎం నాయకుడు కోడూరి చారికి సతీవియోగం





నేలకొండపల్లి, మే 8 (ప్రభాతవార్త): నేలకొండపల్లి గ్రామంకు చెందిన సిపిఎం నాయకుడు కోడూరి (పీర్లెస్) చారి సతీమణి కోడూరి లక్ష్మీ సోమవారం మృతి చెందారు. గత కొద్ది రోజులుగా కోడూరి లక్ష్మీ అనారోగ్యంతో భాధపడుతున్నారు. ఈ మృతి సమాచారం తెల్సిన వెంటనే సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఎం పాలేరు డివిజన్ ఇంచార్జ్ బండి రమేష్, జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, ఏటుకూరి రామారావు, నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి మృతురాలు కోడూరి లక్ష్మీ భౌతికకాయంను సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మృతురాలు కోడూరి లక్ష్మీ కుటుంబ సభ్యులకు వారు తమ ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. ఈ నివాళి కార్యక్రమంలో మండల సిపిఎం నాయకులు మందడపు మురళీకృష్ణ, దుగ్గి వెంకటేశ్వర్లు, సిరికొండ ఉమామహేశ్వరీ, బండి పద్మ, సిరికొండ నాగేశ్వరరావు, భూక్య కృష్ణ, పగిడికత్తుల నాగేశ్వరరావు, కూరపాటి అప్పారావు, తెల్లమేకల శేషబాబు, కొత్తూరు వెంకటాచారీ తదితరులు పాల్గొన్నారు.

## పాత కక్షల నేపథ్యంలో వ్యక్తి దారుణ హత్య

టేకులపల్లి, (ప్రభాతవార్త :



టేకులపల్లి మండలం సంపత్ నగర్ గ్రామంలో పాత కక్షల నేపథ్యంలో ఓ వ్యక్తిని దారుణంగా హత్య చేశారు. బోడు ఎస్ఐ రంజిత్ కథనం ప్రకారం సంపత్‌నగర్ గ్రామానికి చెందిన గోర్ల జానకిరాములు అనే వ్యక్తిని అదే గ్రామానికి చెందిన నిమ్మకంటి వెంకన్న కత్తులతో దాడి చేసి గాయపరిచి హతమార్చాడు. సంపత్‌నగర్‌కు చెందిన పాయం రాములు ఇంట్లో జరిగే కర్మల కార్యక్రమానికి గోర్ల జానకిరాములు, నిమ్మకంట వెంకన్నలు హాజరయ్యారు. వెంకన్న వేసుకున్న ముందస్తు పథకం ప్రకారం కత్తితో అక్కడికి వచ్చాడు. వెంకన్న కుమారుడు నవీన్, గొర్ల జానకిరాములు కుమారుడు హరీష్ ఇసుక ట్రాక్టర్ పనికి కలిసి వెళ్లేవారు. ఆ క్రమంలో ట్రాక్టర్ మీద నుంచి పడి నవీన్ చనిపోయాడు. తన కుమారుని మరణానికి కారణం జానకిరాములు, ఆయన కుమారుడు హరీష్ అనే కక్ష్య పెంచుకొని పథకంతో వచ్చి కత్తితో పొడిచాడు. తీవ్రగాయాలైన జానకిరాములును వెంటనే కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా, మార్గమధ్యలో మృతి చెందాడు. నిమ్మకంటి వెంకన్నను బోడు పోలీసులు వెంటనే అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. హత్య కేసు నమోదు చేసి బోడు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## బస్సు బైక్ ఢీ, ఒకరు మృతి

వైరా, మే08,(ప్రభాతవార్త):



వైరా మండలం తాటిపూడి గ్రామ సమీపంలో బస్సు బైక్‌ను ఢీకొనడంతో ఒకరు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. మధిర నుండి వైరా వస్తున్న ఆర్‌టిసి బస్సు బైక్‌ను ఢీకొట్టడం జరిగింది. ఈ ప్రమాదంలో ఎర్రుపాలెం మండలం బుచ్చిరెడ్డి పాలెం గ్రామానికి చెందిన రాంబాబు అక్కడికి అక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వైరా ఎస్సై వీరప్రసాద్ తన సిబ్బందితో అక్కడికి వెళ్లి ప్రమాదం జరిగిన తీరును పరిశీలించి ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నారు.




## శ్రీనగర్ కాలనీలో కొత్త విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



మండల పరిధిలోని శ్రీనగర్ కాలనీ గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు గ్రామంలోని విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ మరమ్మత్తులకు గురైంది. దీంతో ఆ గ్రామానికి సరఫరా అయ్యే విద్యుత్ సరఫరాలో గత కొన్ని రోజులుగా తీవ్ర అంతరాయాలు ఏర్పడుతున్నాయి. గ్రామంలో కొత్త ట్రాన్స్ ఫార్మర్ నిర్మించి నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయాలని ఆ గ్రామస్తులు విద్యుత్ శాఖ అధికారులకు విన్నవించుకున్నారు. ఆ గ్రామంలోని ట్రాన్స్ ఫార్మర్ మరమ్మత్తులకు గురవ్వడంతో సమీపంలో మరో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ద్వారా సంబంధిత అధికారులు విద్యుత్‌ను పునఃరుద్ధరించిన రాత్రి పూట లో వోల్టేజీ ఉంటుందని, టీవీలు, ఫ్యాన్‌లు, కూలర్‌లు పనిచేయడం లేదని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత విషయమై విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి ప్రతి రోజు తీసుకువెళ్తున్న రేపు, మాపు అని కాలం గడుపుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. శ్రీనగర్ కాలనీ గ్రామస్తులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని ఆ గ్రామస్తులు ముక్తకంఠంతో విద్యుత్ అధికారులను కోరుకుంటున్నారు.



## దబ్బనూతుల కొనసాగుతున్న క్రికెట్ టోర్నమెంట్

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండల పరిధిలోని దబ్బనూతుల గ్రామంలో దబ్బనూతుల యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ఆసక్తికరంగా కొనసాగుతున్నాయి. గత 15 రోజులుగా కొనసాగుతున్న ఈ టోర్నమెంట్‌లో దుమ్ముగూడెం మండలానికి చెందిన పలు క్రికెట్ టీంలు పాల్గొన్నాయి. సోమవారం జరిగిన మ్యాచ్‌లో డీ.కొత్తగూడెం వర్సెస్ కమలాపురం టీంలు ఆడగా కమలాపురం టీం విజయం సాధించింది. కమలాపురం టీంలో మంచి ప్రదర్శన కనపర్చిన చంటిబాబు అనే క్రీడాకారుడికి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును సోందె చలపతి చేతులమీదుగా అందించారు. మరొక మ్యాచ్‌లో కాటాయిగూడెం టీంపై కాశీనగరం టీం విజయం సాధించించి. కాశీనగరం ఆటగాడు వెంకట్‌కు మ్యాన్ ఆఫ్ మ్యాచ్ అవార్డును ఉపాధ్యాయుడు కుర్సం రాంబాబు చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో నిర్వహక కమిటీ సభ్యులు తోట రమేష్, సోందె రమేష్, కట్టం వెంకటేశ్వర్లు, పీచోడి రాజు, నారాయణ, మురళి, చంటి, తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులు ఐఐటీ సీట్లు సాధించేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### -శిక్షణ తరగతులను ఆకస్మికంగా పరిశీలించిన ఐటిడిఏ పీవో

*భద్రాచలం, ప్రభాతవార్త :*

గిరిజన సంక్షేమ శాఖ గురుకులం ఆధ్వర్యంలో నడపబడుతున్న గురుకుల కళాశాలలో చదువుతున్న విద్యార్థినిలు ఐఐటీ సీట్ల కోసం అడ్వాన్స్ ఇస్తున్న కోచింగ్ ప్రత్యేక శ్రద్ధతో తీసుకొని సీట్లు సంపాదించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ అన్నారు. సోమవారం భద్రాచలంలోని సీఓఈ కళాశాలలో ఐఐటీలో సీట్ల కొరకు అడ్వాన్స్ ఇస్తున్న కోచింగ్ క్లాస్‌లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన





విద్యార్థులకు కొన్ని సూచనలు ఇస్తూ అడ్వాన్స్ కోచింగ్ కొరకు బాగా ప్రిపేర్ కావాలని, ముఖ్యంగా మన పాటశాలలో చదవిన పిల్లలే నీట్, ఐఐటీల్లో సీట్లు సంపాదిస్తున్నారని, అందుకొరకు ఫ్యాకల్టీలు అందిస్తున్న కోచింగును పట్టుదలతో చదివి పరీక్షలు బాగా రాయాలని, మన స్టేట్‌లో కాకుండా వేరే స్టేట్‌లో సీటు సంపాదించే విధంగా చదివి సీటు సంపాధించాలని, జేఈఈ పరీక్షలు రాసి క్యాలిఫై అయిన విద్యార్థినిలు తప్పనిసరిగా నీట్, ఐఐటీలో సీట్లు వచ్చే విధంగా చూడాలని, అదేవిధంగా ఎంసెట్‌లో కూడా సీట్లు సంపాదించాలని అన్నారు. కోచింగ్ తీసుకున్న విద్యార్థినిలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించామని, ఇంకా సౌకర్యాలు కల్పిస్తామని, అందుకు మీరు భయపడకుండా బాగా చదివి ప్రశాంతంగా జాగ్రత్తగా పరీక్షలు రాసి ఐఐటీలో సీట్లు సంపాదించి మిమ్మల్ని వేరే పిల్లలు ఆదర్శంగా తీసుకునేలా, మీ యొక్క తల్లిదండ్రులు గర్వపడేలా చేయాలని, ముఖ్యంగా విద్యార్థినిలు ఏ స్టేట్‌లో సీటు వచ్చిన తప్పకుండా వెళ్లి చదువుకోవాలని అన్నారు. నీట్, ఐఐటీలో క్యాలిఫై కావడానికి జూన్ 4 నాడు పరీక్షలు ఉన్నందున జేఈఈ మెయిన్స్‌లో క్యాలిఫై అయినా 26 మంది విద్యార్థినిలపై ప్రత్యేక దృష్టి సారించి వేరే గురుకుల కళాశాల నుండి కోచింగ్ తీసుకుంటున్న 22 మంది పిల్లలు అందరూ తప్పనిసరిగా క్వాలిఫై అయ్యేలా సంబంధిత ఫ్యాకల్టీలు దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఆర్సిఓ గురుకులం డేవిడ్ రాజ్, కళాశాల ప్రిన్సిపల్ దేవదాస్, వసంత కుమారి, కృష్ణ, కనకయ్య, రెహనా, రాజేశ్వరి, అన్నమయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంత్రుల పర్యటన సందర్భంగా సభ స్థల పరిశీలన

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండలంలో ఈ నెల 10వ తేదీన తెలంగాణ రాష్ట్ర మంత్రులు పువ్వాడ అజయ్‌కుమార్, ఇంద్రకరణ్‌రెడ్డి దుమ్ముగూడెంలో పర్యటించనున్న సందర్భంగా ములకపాడు వద్ద దుమ్ముగూడెం పీహెచ్‌సీ సమీపంలోని సభ స్థలాన్ని భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల రేంజర్ అధికారులు మరియు దుమ్ముగూడెం సీ.ఐ దోమల రమేష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు సోమవారం సభ స్థలాన్ని పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తునికాకు కార్మికులకు 2016 నుండి 2021 వరకు చెల్లించాల్సిన తునికాకు బోనస్‌ను భద్రాచలం డివిజన్‌కు రూ.30కోట్లు మంజూరు చేసింది. ఆ తునికాకు కార్మికులకు బోనస్ డబ్బులను మంత్రుల చేతులమీదుగా అందించనున్నారు. ఈ సందర్భంగా ములకపాడు వద్ద ప్రభుత్వం ఆధ్వర్యంలో తునికాకు బోనస్‌ను కార్మికులకు చెల్లించేందుకు భారీ బహిరంగ సభను నిర్వహించనున్నారు. అందుకు తగ్గ ఏర్పాట్లను చేసేందుకు అధికారులు సమాయత్తమవుతున్నారు. దీంతో మంత్రులు పాల్గొనే సభ స్థలాన్ని సోమవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రేంజ్ అధికారులు ప్రసాద్, ఉపేందర్, కనకమ్మ, దుమ్ముగూడెం ఎంపీడీవో ముత్యాలరావు, సీ.ఐ దోమల రమేష్, డీఆర్‌వో శోభన్, పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పత్రాలు లేని 6 ఆటోలు సీజ్

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*



టీఎస్ఆర్టీసీ భద్రాచలం డిపో మేనేజర్ వి.రామారావు, మోటార్ వాహనం ఇన్స్పెక్టర్ ఆర్.స్వర్ణలత సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం బూర్గంపహాడ్ వద్ద వాహన తనిఖీలు జరిపి 72 వాహనాలను తనిఖీ చేసి పత్రాలు సరిగా లేని 6 ఆటోలని సీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ వి.గౌతమీ, సెక్యూరిటీ హెడ్ గార్డ్, ఓపీఆర్ఎస్ సిస్టం సూపర్‌వైజర్ ఎం.వీరవెంకన్న, సిబ్బంది పాల్గొన్నారు.

## వార్త పత్రిక విలేకరి వెంకన్నను పరామర్శించిన రేగా

*సారపాక, ప్రభాతవార్త :*



బూర్గంపహాడ్ మండలం సారపాక పట్టణంలో గల గాంధీనగర్‌కు చెందిన వార్త దినపత్రిక విలేకరి అజ్మీర వెంకన్న ఇటీవల కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు కాలు ఫ్రాక్చర్ అయ్యింది. కాగా విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మరియు పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు సోమవారం అజ్మీరా వెంకన్న ఇంటికి వెళ్ళి పరామర్శించారు. వెంకన్న యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీలత, మండల అద్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీను, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## వాసిరెడ్డి మహేందర్‌రెడ్డి ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఘననివాళి

*సారపాక, ప్రభాతవార్త ::*

బూర్గంపహాడ్ మండలం సారపాక మేజర్ పంచాయతీలోని సీపీఐ కార్యాలయంలో కామ్రేడ్ వాసిరెడ్డి మహేందర్‌రెడ్డి ద్వితీయ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వాసిరెడ్డి మహేంద్ర చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సమితి సభ్యులు పేరాల శ్రీనివాసరావు, బూర్గంపహాడ్ మండల కార్యదర్శి ముప్వా వెంకటేశ్వర్లు (లడ్డ) మాట్లాడుతూ .. కామ్రేడ్ వాసిరెడ్డి మహేందర్‌రెడ్డి మరణం సీపీఐ సారపాక శాఖకు తీరని లోటని, పార్టీలో 30 సంవత్సరాలుగా పనిచేసే సారపాక చుట్టుపక్కల చాలా మంది పేదలకు కాలనీలో ఇళ్ళు ఇళ్ళ స్థలాలు పోరాడి సాధించారని, ఆయన పేరుతో ఒక కాలనీ కూడా నిర్మించడం జరిగిందని, ఈ ప్రాంతంలో ముఖ్యంగా వరదలు వచ్చినప్పుడు వరద బాధితుల కేంద్రాల వద్ద వెళిన వరద బాధితుల కోసం న్యాయం చేయాలని అధికారులను నిలదీసే వారని, ప్రతినిత్యం పేదల కొరకు సీపీఐ ఆధ్వర్యంలో ప్రజల కోసం పనిచేశారని, కరోనా మహమ్మారి వల్ల కరోనాతో మృతిచెంది రెండు సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా వారికి నిజమైన నివాళులర్పిస్తూ జోహార్లు తెలియజేయడం జరిగిందని అన్నారు. ఏఐటీసీ అధ్యక్షులు ఎం.డీ.సాజిద్, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు జహీర్, పాల్గొన్నారు.

## ప్రజల విజ్ఞప్తులకు సత్వరమే పరిష్కారం

### జిల్లా కలెక్టర్ శశాంక



**మహబూబాబాద్, మే8, ప్రభాతవార్త**

ప్రజల నుండి వచ్చే విజ్ఞప్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక తెలిపారు. సోమవారం ఐడిఓసిలోని సమావేశమందిరంలో అదనపు కలెక్టర్ డేవిడ్‌తో కలసి వినతులను స్వీకరించారు. మహబూబాబాద్ జిల్లాకేంద్రం సాలార్‌తండాకు చెందిన గుగులోతు లలిత బిఎస్సి నర్సింగ్ పూర్తిచేశానని తన భర్త యాక్సిడెంట్‌లో చనిపోయినందున కూతురు, తల్లిని పోషించుకునేందుకు ఉద్యోగం ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. 1960-74 సంవత్సర కాలంలో నూకల రాంచంద్రారెడ్డి ఇనాము భూములను ఇళ్ల స్థలాలకు ఇచ్చి ఉన్నారని కూలీ పనులకు వలస వేళ్లడంతో అదే అదునుగా బావించి షెడ్యూల్ కులాల వారు కబ్జాచేసి విక్రయించుకుంటున్నారని గుమ్ముడూరుకు చెందిన ఎం.బిక్షం, వెంకన్న, గోపి లు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్క ధరఖాస్తును సమగ్రంగా పరిశీలించి తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిసిఈవో రమాదేవి, డిఆర్డిఏ పిడి సన్యాసయ్య, జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో దరఖాస్తులు ఆలస్యం చేయకుండా పరిష్కరించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్



**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**

కలెక్టరేట్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో స్వీకస్తున్న దరఖాస్తులను ఆలస్యం చేయకుండా వెంటనే పరిశీలించి పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ సంభంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్, అడీషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్‌డీవో పీడీ శ్రీనివాస్‌లు, ఇట్టి దరఖాస్తులను స్వీకరించి, వివిధ శాఖల జిల్లా అధికారులను వీటిపై వెంటనే స్పందించి తగుచర్యలు తీసుకోవాల్సిందిగా సూచించారు. ఈ ప్రజావాణిలో మొత్తంలో 97 దరకాస్తులు వచ్చాయని తెలియజేశారు.

## ఎల్లమ్మ తల్లి విగ్రహా ప్రతిష్ఠలో పాల్గొన్న మంత్రి



**కొడకండ్ల, మే8 ప్రభాతవార్త :**

ప్రజలందరు సంతోషంగా ఉండాలని పంచాయితీ రాజ్,గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు.సోమవారం కొడకండ్ల లోని ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన ఎల్లమ్మ తల్లి విగ్రహా ప్రతిష్ఠలో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ అమ్మవారి అశిర్వదాలతో ప్రజలు సఖ సంతోషాలతో ఉండాలని కొరారు.కార్యక్రమంలో డీసీసీబి చైర్మన్ కె వెంకటేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర ఈజీఎస్ డైరెక్టర్ అందె వెంకన్న, స్థానిక సర్పంచ్ పసునూరి మధుసుధన్, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రియాంక గాంధీ మీటింగ్‌కి బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు



**ఎర్రుపాలెం ప్రభాతవార్త:**

నిరుద్యోగ యువతరానికి భరోసానిస్తూ, ప్రియాంక గాంధీ పాల్గొనే యువ సంఘర్షణ సభకు ఎర్రుపాలెం మండలం నుంచి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హైదరాబాద్‌కి బయలుదేరారు. ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, బండారు నరసింహారావులు జెండా ఊపి బస్సును ప్రారంభించారు. మండల కాంగ్రెస్ కిసాన్ సెల్ తల్లపురెడ్డి నాగిరెడ్డి, అనుమోలు వెంకట కృష్ణారావు, షేక్ జానీభాషా, భానావత్ శ్రీను, పిల్లి బోస్‌బాబు, యెన్నం పిచ్చిరెడ్డి, గుడేటి బాబు, ఓ.గోపాల్‌రెడ్డి, నంద్రు జనార్ధన్, దేవరకొండ అనిల్‌కుమార్, కోట వెంకయ్య, వి.శాంతయ్య, ఎం.ఆదామ్, దేవరకొండ వెంకటరత్నం, దేవరకొండ చిన్న వెంకటేశ్వర్లు, సగుర్తి వెంకట నారాయణ, దేశపోగు కిషోర్, పతంగి గోపి, యూత్ కాంగ్రెస్ నాయకులు బయలుదేరారు.

## ప్రజావాణిలో ప్రజల నుండి ఫిర్యాదులు అందుకున్న అధికారులు



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

గ్రేటర్ వరంగల్ బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌనిల్ హాల్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో బల్దియాలో వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొని ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం వివిధ విభాగాలకు సంబంధించిన ఫిర్యాదులు 55 అండగా విభాగాల వారిగా టౌన్ ప్లానింగ్ 28, పన్నులు 10, ఇంజనీరింగ్ 10, పబ్లిక్ హెల్త్, శానిటేషన్ 2, వాటర్ సప్లయ్ 5గా వివరాలను అధికారులు వెల్లడించారు. సోమవారం నిర్వహించే ప్రజావాణిలో బాధితులు ఉన్నతాధికారులకు అందించిన ఫిర్యాదులు నెలలు గడిచినిప్పటికి వాటిని పరిష్కరించడంలో క్రింది స్థాయి అధికారులు సిబ్బంది నిర్లక్ష్యం వహించడంతో బాధితులు చెప్పులు అరిగేలా బల్దియా చుట్లూ తిరగడం పరిపాటిగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలం గడిచిన అధికారుల నుండి ఎటువంటి స్పందన లేకపోవడం వల్ల బాధితుల సమస్యలు సమస్యలుగానే ప్రజావాణిలో మిగిలిపోతున్నాయి. ఇందుకు కారణం బల్దియాలో తగినంతగా సిబ్బంది లేకపోవడం వల్ల ఉన్నవారితో నెట్టుకొస్తామని ఉన్నతాధికారుల వాదన. ఏది ఏమైనప్పటికి ఉన్నతాధికారులు స్పంచి ప్రజావాణిలో స్వీకరించిన వినతులు త్వరగా పరిష్కారం అయ్యేలా చొరవ చూపాలని బాధితులు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ రవీందర్‌యాదవ్, ఇంచార్జి అదనపు కమీషనర్ అనిసుర్, రషీద్, ఎస్ఇ ప్రవీణ్‌చంద్ర, సిఎంహెచ్‌వో.డా.రాజేష్, సిహెచ్‌వో శ్రీనివాసరావు, బయలజీస్ట్ మాధవరెడ్డి, డిఎఫ్‌వో శంకర్‌లింగం, డిప్యూటి కమీషనర్లు జోనా శ్రీనివాస్‌రెడ్డి, డిసిపి ప్రకాష్‌రెడ్డి, పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియెగం చేసుకోవాలి

**మాముసూర్ ప్రభాతవార్త మే 08:**

దర్గా కాజీపేట సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను ములకల గూడెంలో తెరాస వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్దన్న పేల ఎమ్మెల్యే అరూరి రమేష్ అదేశానుసారం సొసైటీ చైర్మన్ ఊకంటి వనం రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ వనంరెడ్డి మాట్లాడుతూ రైతులు అహర్నిశలు కష్టపడి పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతును రాజు చేయడమే లక్ష్యంగా దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలు అమల చేస్తున్నారన్నారని వెల్లడించారు. మొదటిరకం వరి ధాన్యానికి 2060, రెండవ రకానికి 2040 చొప్పు ప్రభుత్వమే నేరుగా రైతుల ఖాతాలో వేస్తుందని పేర్కొన్నారు.




## పోషకాహార కిట్లు పంపిణీ



**మధిరటౌన్,మే8ప్రభాతవార్త**

ప్రధానమంత్రి టిబిముక్త్‌భారత్‌అభియాన్ కార్యక్రమంలో బాగంగా రాజ్యసభసభ్యుడు బండిపార్ధసారధిరెడ్డి ఆధ్వర్యంలో అందచేసిన పౌష్ఠికాహార కిట్లను సోమవారం పంపిణీచేసారు. మధిర సిహెచ్‌సి(వందపడకలు)లో దెందుకూరు పిహెచ్‌సి వైద్యాధికారి పృధ్వి, టిబియూనిట్ సీనియర్ పర్యవేక్షకుడు సందీప్ ఆధ్వర్యంలో టిబిబాదితులకు ఈకిట్లను అందచేసారు. ఈసందర్భంగా టిబి వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన మిషన్‌ముక్త్ అభియాన్ మేరకు ప్రతిఒక్కరు ఈవ్యాధిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వం వైద్యశాఖ ద్వారా ఈవ్యాధికి సంబందించిన పూర్తి వైద్యసేవలను ఉచితంగా అందచేయడం జరుగుతుందని, వారికి అవసరమైన పౌష్టికాహారాన్ని కూడా అందించడం ద్వారా వ్యాధిగ్రస్తులు పూర్తిస్థాయిలో ఆరోగ్యవంతులుగా అయ్యేందుకు దోహదపడుతుందన్నారు. ఈవ్యాధిగ్రస్తులు మందులను నిర్ధేశిత విధంగా క్రమం తప్పకుండా వాడడం వలన పూర్తిగా నయంఅవుతుందన్నారు. ఈకార్యక్రమంలో గోలిరమాదేవి,లంకాకొండయ్య,పిపియూనిట్ సిబ్బంది,ల్యాబ్‌టెక్నీషియన్ అనూరాధ తదితరులున్నారు.

## యువసంఘర్షణసభకు తరలిన శ్రేణులు



**మధిరటౌన్,మే8ప్రభాతవార్త**

కాంగ్రెస్‌పార్టీ టిపిసిసి ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్ సరూర్‌నగర్‌లో నిర్వహించిన యువసంఘర్షణ బహిరంగసభకు మధిర మండలం నుండి ఆపార్టీ శ్రేణులు తరలివెళ్ళారు. మండల,నియోజకవర్గ యూత్‌కాంగ్రెస్ ఆధ్వర్యంలో బయలుదేరిన వాహనాలను మండల కమిటి అధ్యక్షుడు సూరంశెట్టికిశోర్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జాతీయముఖ్యనాయకురాలు ప్రియాంకగాంధి హాజరుకానున్న ఈసభలో రాష్ట్రంలోని యువతకు కాంగ్రెస్‌పార్టీ నిరుద్యోగ డిక్లరేషన్‌తో భరోసా కల్పించనున్నదన్నారు. రాష్ట్రప్రభుత్వం నిరుద్యోగులు విద్యార్ధుల పట్ల తీవ్ర నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నదని,తద్వారా గడిచిన 9ఏళ్ళ కాలంలో ప్రభుత్వ కొలువులకోసం ఎంతో మంది యువకులు ఎదురుచూపులు ఎండమావులుగానే మారాయన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం,రాష్ట్రంలోని బిఆర్‌ఎస్ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక పాలనలపై దేశవ్యాప్తంగా ప్రజలను ఐక్యం చేసేందుకు ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహూల్‌గాంధీ హాత్‌సేహాత్‌జోడో యాత్రను నిర్వహించడంతో పాటు కాంగ్రెస్‌పార్టీ ద్వారానే ప్రజలకు మేలు జరుగుతుందన్న నమ్మకాన్ని కల్పించడం జరిగిందన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో రైతుడిక్లరేషన్‌ను ప్రకటించిన కాంగ్రెస్‌పార్టీ నేడు జరుగబోయే యువసభ ద్వారా యూత్‌డిక్లరేషన్‌ను ప్రకటించనున్నదన్నారు. యూత్ నియోజకవర్గ,మండల అధ్యక్షులు తూమాటినవీన్‌రెడ్డి, అద్దంకిరవికుమార్,కర్నాట ిరామారావు,బాలరాజుదారా, జహంగీర్, షేక్‌బాజీ, బండారు నర్సింహారావు, బిట్ర ఉద్దండయ్య,రహీం,చక్రి, ఆదిమూలం శ్రీనులతో పాటు పలువురున్నారు.




# మావోయిస్టు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన కలెక్టర్



కొత్తగూడెం, మే 8 - ప్రభాతవార్త: గుండాల మండలానికి చెందిన దుర్గం రాంబాబును 2008 జనవరి 21న పోలీస్ ఇన్ఫార్మర్ అనే నెపంతో మావోయిస్టుల చేతిలో హత్యకు గురైన దివంగత రాంబాబు కుటుంబానికి జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ సోమవారం రూ.10 లక్షల ఆర్థిక సాయం చెక్కును అందించారు. రాంబాబు భార్య దుర్గం రేవతి, కుమారుడు కిషోర్, కుమార్తె దుర్గం ప్రియ, తల్లి మల్లమ్మకు ఆర్థిక సాయపు చెక్కును అందజేశారు. పేద కుటుంబానికి చెందిన తాము కూలీ పనులు చేసూనత జీవనం సాగిస్తున్నామని, కుటుంబాన్ని పోషించే తన భర్తను మావోలు హత్య చేయడంతో పెద్ద దిక్కు కోల్పోయామని, కుటుంబ పోషణ చాలా భారం కావడంతో జీవనం చాలా కష్టంగా మారిందని దుర్గం రేవతి అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## డీవైఎస్‌వోగా సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయుడిని నియమించాలి

కొత్తగూడెం స్పోర్ట్స్, మే 8 - ప్రభాతవార్త:



వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం ద్వారా డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ ఆఫీసర్ పోస్టుని ప్రిన్సిపల్ సెక్రటరీ టూ గవర్నమెంట్ ఆదేశాల మేరకు క్రీడల్లో మంచి ప్రతిభ కలిగిన వివిధ స్థాయిల్లో క్రీడల్లో పాల్గొన్న అనుభవం ఉన్న సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయుడిని డీవైఎస్‌వోగా నియమించాలని కలెక్టర్‌ను కోరారు. ఈ మేరకు వినతి పత్రం అందించారు. ఆర్చరీ ప్రత్యేక స్థలం చూపిస్తాము, సమ్మర్ కోచింగ్ క్యాంపు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలసుబ్రహ్మణ్యం, రామనాథం, వెంకటనారాయణ, జనార్ధన్, పుట్టా శంకరయ్య, యుగంధర్‌లు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వినతులు స్వీకరణ

భూపాలపల్లి, మే08, ప్రభాతవార్త

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలను ప్రాధాన్యత ఇచ్చి సత్వరమే పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం ఇల్లందు క్లబ్ హౌజ్‌లో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 17 ధరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను సైతం పరిష్కార మార్గం చూపాలని ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించుటకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ ఆశాలత పాల్గొన్నారు.

## ప్రజాదివస్‌లో వినతుల స్వీకరణ

భూపాలపల్లి, మే08, ప్రభాతవార్త

పోలీస్‌స్టేషన్‌కు సమస్యలతో వచ్చే బాధితులతో మర్యాదగా వ్యవహరించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివస్ కార్యక్రమంకు వచ్చిన 20 ఫిర్యాదులను స్వీకరించిన ఎస్పీ సురేందర్‌రెడ్డి వారికి సత్వరమే న్యాయం జరిగేలా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని, అలాగే పోలీసులు విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, సంఘ విద్రోహక చర్యలకు పాల్పడే వారి సమాచారం పోలీసులకు తెలియ పరచాలని ఎస్పీ కోరారు.

## కారు ద్విచక్ర వాహనం ఢీ

**-ఇద్దరికీ తీవ్ర గాయాలు**

చిట్యాల, మే 8, ప్రభాతవార్త

మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో ఎదురెదురుగా వస్తున్న కారు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటనలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఇల్లంతకుంట మండలం భోగంపాడు గ్రామానికి చెందిన కారు డ్రైవర్ విష్ణు జడల్‌పేటకు వెళ్తున్నాడు. కమలాపురం మండలం గుడూరుకు చెందిన పింగిలి లావణ్య రాంరెడ్డి దంపతులు జడల్‌పేట నుండి చిట్యాలకె వస్తున్న క్రమంలో పోలీస్ స్టేషన్ సమీపంలోని మెయిన్ రోడ్డు వద్ద ఎదురెదురుగా రెండు వాహనాలు ఢీ కొన్నాయని తెలిపారు. ఈరోడ్డు ప్రమాదంలో లావణ్యకు స్వల్ప గాయాలు కాగా రాంరెడ్డి కాలు విరిగి తీవ్ర గాయాలైనట్లు చెప్పారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ కృష్ణ ప్రసాద్ సంఘటన స్థలానికి వెళ్లి క్షతగాత్రులను స్థానిక సివిల్ ఆసుపత్రికి తరలించారు.

# పల్లె సీమల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి

**-ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి**

**-జూకల్ గ్రామ అభివృద్ధికి ప్రత్యేక కృషి..!**

**-రూ.30లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లు ప్రారంభం**

**-జిపి, ముదిరాజ్ భవనాల నిర్మాణానికి శంకుస్థాపన**



చిట్యాల, మే 8, ప్రభాతవార్త

గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్య స్థాపన కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి స్పష్టం చేశారు. ఈమేరకు మండలంలోని జూకల్ గ్రామంలో రూ.60లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లకు నిర్మాణాలను ప్రారంభించారు. అలాగే గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణానికి, ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే లాంఛనంగా శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని తెలిపారు. రైతుల నుండి మొదలుకొని కులమతాల, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందించి ప్రజాదరణను పొందుతుందని గుర్తు చేశారు. ప్రజా సంక్షేమంతో పాటు గ్రామాల అభివృద్ధి కోసం అనేక పథకాలను రూపొందించి అమలుపరిచిన ఘనత సిఎం కేసిఆర్‌కు దక్కుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న పథకాలను ఆదర్శంగా తీసుకొని ఇతర రాష్ట్రాలలో అమలుపరిచే ప్రయత్నం చేస్తున్నాయని పేర్కొన్నారు. పట్టణాలకు ధీటుగా గ్రామాలను అభివృద్ధి పథంలో నిలిపిన ఘనత రాష్ట్రానికి దక్కుతుందని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమంతో పాటు విద్య, వైద్య రంగాలను పటిష్టం చేసి కార్పోరేట్ స్థాయిలో విద్య వైద్య రంగాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకు వచ్చిందని వివరించారు. మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనతో పాటు, అదనపు గదుల నిర్మాణాలను చేపట్టడం జరిగిందన్నారు. జూకల్ గ్రామం అభివృద్ధి పథంలో ముందంజలో ఉన్నట్లు కితాబిచ్చారు. గ్రామ స్థల సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేయడం జరుగుతుందని చెప్పారు. ఎమ్మెల్యే వెంట ఎంపిపి దావు వినోద-వీరారెడ్డి, జడ్పీటీసీ గొర్రె సాగర్, పిఎసిఎస్ ఛైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, ఎంపిడిఓ రామయ్య, పిఆర్ ఏఈ రవి కుమార్, ఏపిఓ అలీమ్, ఎంపిటీసీ జంబుల తిరుపతి, సర్పంచ్‌లు పుట్టపాక మహేందర్, పువ్వాటి రాణి- వెంకటేశ్వర్లు, చింతల శ్వేత-సుమన్, పాపిరెడ్డి, హాజీబేగం-శంషుద్దీన్, డైరెక్టర్‌లు మహేందర్, పొరెడ్డి సుదర్శన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఆరేపల్లి మల్లయ్య, ప్రధాన కార్యదర్శి మడికొండ రవీందర్ రావు, ఏరుకొండ రాజేందర్, పిట్ట సురేష్ బాబు, గుండా రవీందర్, సదానందం, ముదిరాజ్ సంఘ సభ్యులు, గ్రామస్థులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**-పిఏసిఎస్ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రా రెడ్డి**

గణపురం, మే 8, ప్రభాతవార్త

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని గణపురం పిఏసిఎస్ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రా రెడ్డి తెలిపారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండలంలోని నగరంపల్లి, అప్పయ్యపల్లి గ్రామాల్లో సర్పంచ్‌లు ఆలూరి కుమార స్వామి, ఐలోని శశిరేఖతో కలిసి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ..రైతులు ఎవరూ అధైర్యపడొద్దని, రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం ఉంటుందని, చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. కొనుగోలు నిర్వాహణలో ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు ఉన్న వెంటనే మాదృష్టికి తీసుకురావాలని, రైతులకు సేవ చేయడానికి నిరంతం 24గంటలు అందుబాటులో ఉంటామని ఛైర్మన్ తెలిపారు. ఎంపిటీసీ మంద అశోక్ రెడ్డి, డైరెక్టర్‌లు ఆవుల రాజమ్మ-రాజయ్య, కన్నెబోయిన కుమార్ యాదవ్, రామంచ చంద్రయ్యలు, సీఈఓ జీడి విజయ్, మండల అధికార ప్రతినిధి మోతే కర్ణాకర్ రెడ్డి, ఉపసర్పంచ్ పల్లెబోయిన సదయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు ఇడబోయిన సంతోష్, ఎలబోయిన భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## గణపురంలో ఘనంగా హనుమాన్ స్వాముల నగర సంకీర్తన

గణపురం, మే 8, ప్రభాతవార్త



గణపురం మండల కేంద్రంలో సోమవారం హనుమాన్ స్వాములు గ్రామంలోని వీధి వీధిన నగర సంకీర్తన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా కొనసాగించారు. స్వాములు అందరూ శ్రీ దక్షిణ ముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించిన అనంతరం సుమారు వంద మందికి పైగా స్వాములు ఆంజనేయ స్వామి దేవాలయం నుండి సాయిబాబా దేవాలయం, నాగవీధి నాగన్న రెడ్డి గుడి, పోచమ్మ తల్లి, గ్రామ దేవతలు భూలక్ష్మీ, శ్రీ పట్టాభిరామాలయ దేవాలయం, అదేవిధంగా శ్రీ గణపేశ్వరాలయం ఆలయం కోటగుళ్ల, గణపతి దేవాలయాల వద్ద హనుమాన్ స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండి పాడిపంట సమృద్ధిగా పండాలని గ్రామంలోని దేవుళ్లందరికీ హనుమాన్ స్వాములు పూజలు నిర్వహించి ఆటపాటల మధ్య హిందూ సాంప్రదాయాలను కనువిందులుగా చేసి గ్రామంలో అంగరంగ వైభవంగా నగర సంకీర్తనలు కొనసాగించారు.

# కిష్టారం ఓసీలో ఈద్ మిలాప్

కొత్తగూడెం, మే 8 - (ప్రభాతవార్త):
సింగరేణి కొత్తగూడెం ఏరియా కిష్టారం ఓసీలో పిట్ సెక్రటరీ గద్దె మురళీకృష్ణ అధ్యక్షతన ముస్లీం సోదరుల ఆధ్వర్యంలో ఈద్ మిలాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కిష్టారం ఓసీ పీవో ఎంవీ నరసింహారావు, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, మేనేజర్ బి.రామకృష్ణ, అబ్దుల్ బాసిత్‌లు పాల్గొని మాట్లాడుతూ... పవిత్ర ఖురాన్ గ్రంథంలో రంజాన్ పండుగకు నెలరోజులు సూర్యోదయం నుంచి సూర్యాసనతమయం వరకు ఉపవాసం ఉంటూ పేదవారి యొక్క ఆకలి దప్పికలు గురించి ఆలోచించేలా ఈ నెలరోజులు కఠినంగా చేసి నెలరోజుల తర్వాత కులమతాలకు అతీతంగా సంతోషంగా చేసుకునే ఈద్ మిలాప్ పండుగ, ప్రతీ ఒక్క మనిషి మానత్వంతో



జీవించాలని అన్నారు. ఈ గ్రంథం మానవులందరి కోసం అవతరించిందని, మనమందరం పరస్పరం సోదరులమని, పరస్పర ప్రేమానురాలగాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రమేష్, అశ్వక్, అఫ్రోజ్, సుధాకర్, రాజేశ్వరరావు, శ్రీనివాస్, బాలాజీ, రాజశేఖర్, భాస్కర్, వెంకటేశ్వర్లు, హరి, బాలయోగి, నరసింహారాజు, నజీర్, హమీద్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## కొల్హాపూర్ ట్రైన్‌ను ప్రారంభించడం అభినందనీయం

కొత్తగూడెం టౌన్, మే 8 - (ప్రభాతవార్త):



కొల్హాపూర్ ట్రైన్ బెల్లు ట్రైన్ భద్రాచలం రోడ్డుకు వచ్చిన సందర్భంగా కొవ్వూరు రైల్వేలైన్ సాధన కమిటీ కన్వీనర్ కొదమసింహం పాండురంగాచార్యులు, సిటిజన్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు స్టేషన్ అధికారులను సన్మానించారు. రైల్వే ఏరియా అధికారి రంజిత్‌కుమార్‌కు స్వీట్లు తినిపించి శాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలోకల్లూరు సాయిశంకర్, పవన్ కల్యాణ్, శ్రీనివాస్, బాబులాల్, రమణ, సంపత్, సుమన్, చైతన్య, సంతోష్ తదితరులు పాల్గొన్నారు. రైల్వే అధికారులను కొదమసింహం అభినందిస్తూ భద్రాచలం రోడ్ నుంచి డోర్నకల్ వరకు ఉన్న రైల్వే స్టేషన్‌లో గిరిజన ప్యాసింజర్లను ప్రయాణించడానికి తప్పనిసరిగా గతంలో నడిచిన ఉదయం డోర్నకల్ ప్యాసింజర్, సాయంకాలం కాజీపేట ప్యాసింజర్ తప్పనిసరిగా నడపాలని, ఈ ప్రాంతం పారిశ్రామిక ప్రాంతమని, గిరిజన వాసులకు సెంటర్ అయిన భద్రాచలం రోడ్డు నుంచి కరోనాకు ముందుగా నడిచిన అన్ని రైళ్లను పునరుద్దరించాలని డిమాండ్ చేశారు.

## రోడ్డును పూర్తి స్థాయిలో విస్తరించాలి

### - పరిశీలించిన కేవీ రంగాకిరణ్

కొత్తగూడెం టౌన్, మే 8 - (ప్రభాతవార్త):
కొత్తగూడెం గణేష్ టెంపుల్ ప్రగతినగర్ రోడ్డు పూర్తి స్థాయిలో విస్తరించాలని బీజేపీ జాతీయ మీడియా సెల్ కో ఆర్డినేటర్ ఓబీసీ కేవీ రంగాకిరణ్ అన్నారు. గణేష్ టెంపుల్, ప్రగతినగర్ రోడ్డు విస్తరణలో భాగంగా ఇళ్లు నష్టపోయిన స్థానికులతో కలిసి మున్సిపల్ కమిషనర్ రఘు నాయక్, టీపీవో ప్రభాకర్, మున్సిపల్ ఏఈ మధులతో చర్చించారు. రోడ్డు విస్తరణకు పూర్తిగా సమర్థిస్తామని, కానీ మున్సిపల్ అధికారులు కొందరిని టార్గెట్ చేసి వారి ఇళ్లను కూల్చడం సరికాదని, మరికొంత మంది ఇళ్లను వదిలిపెట్టడం ఎన్నో అనుమానాలకు తావిస్తోందని, వాటిని నివృత్తి చేస్తూ మున్సిపల్ అధికారులు పారదర్శకంగా రోడ్డు విస్తరణ చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోలా నర్సింహారావు, మోహన్‌బాబు, ఐత ప్రకాష్, నారాయణరావు, పబ్బతి ప్రసాద్, బీజేపీ నాయకులు చింతలచెర్వు శ్రీనివాసరావు, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల ఆరోగ్య శ్రేయస్సు ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

### - ఆరోగ్య ఉప కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వనమా

లక్ష్మీదేవిపల్లి, మే 8 - (ప్రభాతవార్త):



ప్రజల ఆరోగ్య శ్రేయస్సు ప్రభుత్వం ప్రధాన లక్ష్యం అని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని శ్రీనగర్‌కాలనీ పంచాయతీలో రూ.16 లక్షలతో నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రాన్ని ప్రారంభించారు. పేద ప్రజల ఆరోగ్యమే శ్రేయస్సు ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని, పేద ప్రజల కోసం సీఎం కేసీఆర్ అహర్నిశలు శ్రమిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఎంపీపీ భూక్యా సోనా, సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు, ఉర్దూఘర్ కమిటీ చైర్మన్ అన్వర్‌పాషా, సర్పంచ్ పూనెం నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ లగడపాటి రమేష్, డైరెక్టర్లు శేషాద్రి వినోద్, బీఆర్ఎస్ నాయకులు, వార్డు మెంబర్ నిమ్మకాయల సాంబశివరావు, రైతు సమన్వయ కమిటీ సభ్యులు కృష్ణార్జున్‌రావు, ఐకి సత్యనారాయణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు మరింత చేరువగా పోస్టల్ సేవలు

### -సబ్‌పోస్టాఫీస్‌ను ప్రారంభించిన పోస్టల్ సూపరింటెండెంట్ రవికుమార్

ములకలపల్లి, మే 8 (ప్రభాతవార్త :



వివిధ రకాల పోస్టల్ సేవలు ప్రజలకు మరింత చేరువలో ఉన్నాయని, తాజాగా అందు బాటులోకి వచ్చాయని ఖమ్మం డివిజన్ పోస్టల్ సూపరిం టెండెంట్ రవికుమార్ అన్నారు. సోమవారం ములకలపల్లి మండల కేంద్రంలో సబ్ పోస్టాఫీసు కార్యాలయాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ మారుతున్న కాలానికి, ఆధునికతకు అనుగుణంగా పోస్టల్ శాఖ సేవలను మరింత విస్తరిస్తుందన్నారు. పొదుపు పథకాలతో పాటు వివిధ రకాల బీమా పథకాలు అందిస్తూ ఇప్పటికే పోస్టల్ శాఖ ముందుందన్నారు. పొదుపు పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సర్పంచ్ బీబినేని భద్రం, ఎంపీటీసీ మెహరామణి, ఏపీఎం రవీంద్ర, ఏఎస్పై పుల్లారావు, పోస్టల్ ఏఎస్పీ రంజిత్‌కుమార్, ఏపీవో ప్రవీణ్‌కుమార్, ఎస్‌పీఎం సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.




## శ్రమశక్తి అవార్డు గ్రహీతకు సన్మానం

కొత్తగూడెం టౌన్, మే 8 - (ప్రభాతవార్త):



మేడే సందర్భంగా శ్రమశక్తి అవార్డు అందుకున్న టీబీజీకేఎస్ 11మెన్ కమిటీ మెంబర్ కాపుకృష్ణను రుద్రంపూర్‌లో పలు రాజకీయ పార్టీల అధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మన ప్రాంత వాసికి శ్రమశక్తి అవార్డు రావడం చాలా గర్వకారణంగా ఉందని, ఇంకా కార్మికుల మన్ననలు పొందుతూ కార్మికులకు సేవ చేస్తూ ఇటువంటి అవార్డులు మరెన్నో తీసుకోవాలని, ఇంకా పేరుప్రఖ్యాతలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మంచుపల్లి బీఆర్ఎస్ అధ్యక్షుడు ఉమర్, ఎంపీటీసీ ఇళ్ల పరమేష్, ఆత్మకమిటీ డైరెక్టర్ నిమ్మల సాగర్, బీఆర్ఎస్ నాయకులు రాసపల్లి రాజేంద్రప్రసాద్, రామచంద్ర, సకినాల సమ్మయ్య, నాంపల్లి కుమార్, బేతాళ రవి, మందా సంజీవరావు, పల్లి జయరాజు, నాగరాజు, మనోహర్, కాంతారావు, యాకూబ్ పాల్గొన్నారు.

## ఎంపీటీసీ కొల్లు పద్మను పరామర్శించిన ఎమ్మెల్యే

లక్ష్మీదేవిపల్లి, మే 8 - (ప్రభాతవార్త):



మండలంలోని శ్రీనగర్‌కాలనీ ఎంపీటీసీ కొల్లు పద్మ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసున్న ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు సోమవారం ఆమెను పరామర్శించారు. ఆమె ఇంటికి వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఎంపీపీ భూక్యా సోనా, మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వర్లు, సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు, బాబురావు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ విశ్రాంత చైర్మన్ మృతికి సంతాపం

కొత్తగూడెం లీగల్, మే 8 - (ప్రభాతవార్త):
అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ విశ్రాంత చైర్మన్ వెంకటరెడ్డి మృతికి జిల్లా కోర్టు భవన సముదాయంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్‌కుమార్ మక్కడ్ అధ్యక్షతన సంతాపం తెలిపారు. హైదరాబాద్‌లో మృతి చెందిన విశ్రాంత చైర్మన్ వెంకటరెడ్డి ఆత్మశాంతి కోసం మౌనం పాటించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా వెంకటరెడ్డి 1990కి ముందు పనిచేశారని, అప్పుడు ప్రజల చెంతకు న్యాయాన్ని తీసుకొచ్చారని, ఎనలేని కృషి చేశారని అన్నారు. జీవీకే మనోహర్‌రావు, కటికం పుల్లయ్య, ఏపూరి బాబురావు, దుంద్ర రమేష్, రావిలాల రామారావు, కాసాని రమేష్, సాహు సంతోష్‌లాల్, జీకే అన్నపూర్ణ, సీనియర్ న్యాయవాదులు వెలగల నాగిరెడ్డి, జే.పద్మనాభరావు, సింగు ఉపేందర్, ఎర్రపాటి కృష్ణ, టి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి ఫిర్యాదులు పరిష్కారానికి చొరవ తీసుకోవాలి

**- కలెక్టర్ అనుదీప్**

*కొత్తగూడెం, మే 8 - ప్రభాతవార్త:*



ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కలెక్టర్ అనుదీప్ అన్నారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులు స్వీకరించారు. పెండింగ్ ప్రజావాణి ధరఖాస్తులను అనుసరించి పర్యవేక్షణ చేయాలని డీఆర్వో అశోక్ చక్రవర్తిని సూచించారు. ముల్కలపల్లి మండలం తిమ్మంపేటకు చెందిన కోంద్రు వంశీ వినయ్, అశ్వారావుపేటకు చెందిన వ్యక్తి, అన్నపురెడ్డిపల్లి మండలం తొట్టిపంపు గ్రామానికి చెందిన వసంతరావు, లక్ష్మీదేవిపల్లి మండలం సాటివారిగూడెంకు చెందిన కొప్పుల పద్మలు తమ విజ్ఞప్తులు అందించారు. వీటితో పాటు మరికొన్ని ధరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అనుదీప్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నేటి సాయంత్రంలోగా జూనియర్ పంచాయతీ కార్యదర్శుల్లో విధుల్లో చేరాలి

**- జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్**

*కొత్తగూడెం, మే 8 - ప్రభాతవార్త:*



జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సేవలు క్రమబద్ధీకరించాలని, సమ్మెలో పాల్గొన్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఈ నెల 9వ తేదీ మంగళవారం సాయంత్రం 5 గంటల్లోగా ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు విధుల్లో చేరాలని జిల్లా కలెక్టరన అనుదీప్ అన్నారు. సమ్మె చేస్తున్న పంచాయతీ కార్యదర్శులు విధుల్లో చేరాలని సోమవారం ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు మేరకు 9వ తేదీ సాయంత్రం 5 గంటల్లోగా విధుల్లో చేరే అంశంపై పంచాయతీ కార్యదర్శులు సమ్మె విరమించి విధులకు హాజరుకావాలని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు 9వ తేదీ మంగళవారం సాయంత్రం 5 గంటల్లోగా విధులకు హాజరుకాకపోతే ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ అవకాశాన్ని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పరిగణలోకి తీసుకొని విధుల్లో చేరాలని చెప్పారు.

## ప్రజావాణిలో కలెక్టర్‌ని కలిసి వినతిపత్రం ఇచ్చిన భాస్కర్ నగర్ ఎస్టి కాలనీ వాసులు

*సారపాక, ప్రభాతవార్త:*



బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామ పంచాయతీ పరిధిలోని భాస్కర్ నగర్(వంక పుల్లారెడ్డి నగర్), ఎస్టీ కాలనీ వాసులు సిపిఐ(ఎంఎల్) పార్టీ నాయకులు ముత్యాల సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ దురిశెట్టి అనుదీప్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో వచ్చిన వరదలకు భాస్కర్ నగర్ ఎస్టి కాలనీ పూర్తిగా వరద ముంపుకు గురైందని, ఆ కాలనీని మెట్టప్రాంతానికి తరలించాలని, అప్పటి నుండి ఇప్పటి వరకు ఎన్నో సార్లు కలెక్టర్‌కు వినతిపత్రాలు ఇస్తూవస్తున్నాం. ఈ సారైనా మాకు వేరే ప్రాంతాల్లో స్థలాలు కేటాయించి ఇస్తారని ఆశిస్తున్నామన్నారు. మానవ హక్కుల వేదిక ఉమ్మడి జిల్లా కార్యదర్శి నల్లమోతు సురేష్, కాలనీ వాసులు గజ్జల అలివేలు, కరుణ, మర్మం లక్ష్మి, ఎట్టి మధు, కుంపటి కరుణాకర్, పద్మ, కారం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బంది సమయపాలన పాటించాలి: కలెక్టర్ అనుదీప్

*కొత్తగూడెం, మే 8 - ప్రభాతవార్త:*



సిబ్బంది సమయపాలన పాటించాలని, నిబద్ధతతో పనిచేయాలని, ప్రజలకు జవాబుదారిగా ఉండాలని, టైం ప్రకారం విధులకు హాజరుకావాలని జిల్లా కలెక్టరన దురిశెట్టి అనుదీప్ అన్నారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయంలో సిబ్బంది బయోమెట్రిక్ హాజరు, సీఎం హామీలు, రెండవ విడత గొర్రెల పంపిణీ, ఎన్నికల విధులు, రీడింగ్ రూములు ఏర్పాటు తదితర అంశాలపై అన్ని శాఖల అధికారులతో సమీక్షించారు. క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహించే విధంగా టూరు డైరీ నివేదికలు అందజేయాలని అన్నారు. సిబ్బంది సమయపాలన పాటించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, సమయపాలన పాటించకపోతే అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని, రెండవ విడత గొర్రెలు పంపిణీకి ఎంపిక చేసిన లబ్ధిదారులు మూలధన వాటా చెల్లింపు ప్రక్రియ పూర్తి చేసేందుకు మండల ప్రత్యేక అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయి పర్యటనల్లో దళితబంధు, గొర్రెల పంపిణీ యూనిట్లు మూలధనం చెల్లింపు ప్రక్రియ పరిశీలన చేయాలని, అధికారులతో సమీక్షలు నిర్వహించాలని అన్నారు. 106 సొసైటీల్లోని 3487 మందికి గొర్రెల పంపిణీ లక్ష్యంగా కాగా 3461 మంది లబ్ధిదారుల విచారణ ప్రక్రియ పూర్తి చేశామని, మిగిలిన 26 మంది లబ్ధిదారుల విచారణ ప్రక్రియ ఈ నెల 10వ తేదీ వరకు పూర్తి చేయాలని ఎంపీడీవోలను ఆదేశించారు. ఎంపిక చేసిన 3487 మంది లబ్ధిదారుల్లో 1570 మంది లబ్ధిదారుల ధృవీకరణ వివరాలు ఆన్‌లైన్ చేయడం జరిగిందని, మిగిలిన 1917 మంది లబ్ధిదారుల వాటా చెల్లించారని, 1919 మంది చెల్లింపు ప్రక్రియను సత్వరమే పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అన్నిశాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులపై శ్రద్ధ వహించాలి

**-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు**

*భద్రాచలం, ప్రభాతవార్త :*



జేఈఈ, నీట్ మెయిన్స్ అడ్వాన్స్ కోచింగ్ కొరకు శిక్షణ తీసుకుంటున్న ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పిల్లలపై దృష్టి సారించి వెనుకబడిన సబ్జెక్టుల పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రు అన్నారు. సోమవారం భద్రాచలంలోని సిఓఈ కళాశాలలో జేఈఈ మెయిన్స్‌లలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థినిలకు కోచింగ్ ఇస్తున్న ఫ్యాకల్టీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిల్లలకు ఏ సబ్జెక్టులపై అనుమానం ఉందో ఆ సబ్జెక్టులపైన మక్కువ కలిగేలా ఫ్యాకల్టీలు గుర్తించాలని, సబ్జెక్టులపై ఉన్న భయాన్ని పోగొట్టాలని, మీరు కోచింగ్ ఇస్తున్న సబ్జెక్టు పిల్లలకు అర్థమయ్యే రీతిలో చెప్పాలని, పిల్లలు టెన్షన్ పడకుండా చూడాలని, విద్యార్థినిలు ఏ సబ్జెక్టులో అయితే వెనుక బడి ఉన్నారో అందుకు ఫ్యాకల్టీనే బాధ్యత వహించాలని అన్నారు. విద్యార్థినిలు తప్పనిసరిగా స్కిల్ నైపుణ్యాలు బయటపడేలా సంబంధిత ఫ్యాకల్టీలు వారి యొక్క ఆలోచన విధానాన్ని బట్టి వారు టెన్షన్ పడకుండా కోచింగ్ ఏవిధంగా అర్థం చేసుకుంటున్నారో ఫ్యాకల్టీలు గమనించి పిల్లలు యొక్క మనోభావాలను అర్థం చేసుకొని, వారు పరీక్షలకు ఎటువంటి సంకోచం లేకుండా హాజరయ్యేలా చూడాలని, విద్యార్థినిలలో దాగి ఉన్న ప్రతిభను బయటకు తీయాలంటే వారి యొక్కగతంలో రాసిన సబ్జెక్టులు పరిశీలించి పిల్లల యొక్క వీక్ పాయింట్ గమనించాలని, ఏ పిల్లలైతే బాగా అర్థం చేసుకుని పరీక్షలకు సిద్ధమవుతారో ఆ పిల్లల చేత తోటి పిల్లలకు సలహాలు, సూచనలు అందే విధంగా చూడాలని, ఒక నెలలో వీక్ సబ్జెక్టులన్నీ పిల్లల చేత కవర్ చేయాలని, జూన్, జూలైలో వీక్ సబ్జెక్టులు కవర్ చేస్తే తప్పనిసరిగా పిల్లలు బాగా ఇంప్రూవ్ అయి పరీక్షలు బాగా రాసి రిజల్ట్ బాగా వచ్చే అవకాశం ఉంటుందని, అందుకు తగ్గ బోధన విద్యార్థినిలకు సంబంధించిన ఫ్యాకల్టీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని 90శాతం రిజల్ట్ వచ్చేలా చూడాలన్నారు. జేఈఈ మెయిన్స్ పరీక్షల్లో క్వాలిఫై అయిన విద్యార్థులు యొక్క ఫోటోలు ప్రత్యేకంగా ఫ్లెక్సీ తయారు చేయించి మార్కులతో సహా కళాశాల ముందు ప్రదర్శించాలని ప్రిన్సిపల్‌కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఆర్‌సిఓ గురుకులం దేవిడ్‌రాజ్, కళాశాల ప్రిన్సిపాల్ దేవదాస్, ఫ్యాకల్టీలు వసంతకుమారి, కృష్ణ, కనకయ్య, హేమచందర్, వెంకటేశ్వర్లు, మాధవి, రెహానా, శ్రీజ, అన్నమయ్య, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వివిధ అంశాలపై శిక్షణ జరిగేలా చూడాలి

**-ఏపీవో డేవిడ్‌రాజ్**

*భద్రాచలం, ప్రభాతవార్త :*



గురుకుల కళాశాల, ఆశ్రమ పాఠశాలలో జరుగుతున్న సమ్మర్ క్యాంపులలో గిరిజన విద్యార్థులలో దాగివున్న ప్రతిభను నైపుణ్యాలను గుర్తించి వారు భవిష్యత్తులో ఉపయోగించుకునే విధంగా వివిధ అంశాలపై శిక్షణ జరిగేలా చూడాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్, ఇన్చార్జి ఆర్సిఓ గురుకులం డేవిడ్‌రాజు అన్నారు. సోమవారం ఐటీడీఏ సమావేశం మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతం పోట్రు అధికారిక పనులపై వెళ్లి అందుబాటులో లేనందున, వివిధ ఆదివాసీ గిరిజన గ్రామల నుండి గిరిజన దర్బార్‌కు వచ్చిన గిరిజనుల నుండి డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి రమాదేవితో కలిసి ఆయన అర్జీలు స్వీకరించి తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా చూడాలని ఆయన అన్నారు. గిరిజనులు సమర్పించిన అర్జీలతో పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, ట్రాక్టర్ రుణాలు, వ్యవసాయానికి సంబంధించి కరెంటు, బోర్లు, మోటారు గిరిజన గ్రామాలలో రోడ్డు సౌకర్యం, కిరాణా షాపులు, ఫ్యాన్సీ స్టోర్, స్వయం ఉపాధి జీవనోపాధి పెంపొందించుకోవడానికి, షాపింగ్ కాంప్లెక్స్‌ల నిర్మాణం కొరకు, పై చదువులు చదవడానికి ఆర్థిక సహాయం కొరకు, దీర్ఘకాలిక రోగాలకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు, ఇతర స్వయం ఉపాధి పథకాల కొరకు గిరిజనులు అర్జీలు పెట్టుకున్నారని, ఈ అర్జీలు అన్ని పరిశీలించి అర్హత కలిగిన ప్రతి గిరిజనులకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ సురేష్‌బాబు, ఏపీఓ పవర్ మునీర్‌పాషా, డిఎస్ఓ ప్రభాకర్‌రావు, ఏడి అగ్రికల్చర్ భాస్కర్, హెచ్ఈఓ దుర్గయ్య, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ విభాగం నుండి నాగభూషణరావు, వివిధ శాఖల సిబ్బంది చలపతి, సుగుణ, వెంకటేశ్వర్లు, బాలమల్లు, రాజాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగును ప్రారంభించిన మేయర్ నీరజ




ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆదేశాల మేరకు సోమవారం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్ బస్తి దావాఖానా నందు ఖమ్మం నగర మేయర్ పూనుకొల్లు నీరజ, మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రజలందరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని, ప్రభుత్వం ఉచితంగా అందించే కళ్లద్దాలను అర్హులందరూ పొందాలని కోరారు. ఉచిత కళ్ళ ఆపరేషన్ కూడా చేయించబడతాయని తెలియజేవారు. తెలంగాణ ప్రభుత్వం జ్రల అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ప్రాథమికంగా ప్రతి ఒక్కరికి కంటి వెలుగు ద్వారా కంటి పరీక్షలు చేయాలని సదుద్దేశంతో భారత దేశంలో ఎక్కడా లేనివిధంగా సరికొత్త పథకాన్ని కేసీఆర్ రూపొందించి ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్, ట్రేని కలెక్టర్ రాధిక గుప్తా, స్థానిక కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు, ఆళ్ళ అంజిరెడ్డి, డివిజన్ నాయకులు, డీప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ రాంబాబు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంధ్య రాణి, ఏఎన్ఎంలు, కంటి వెలుగు వైద్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.




## వచ్చిన ఫిర్యాదులన్ని త్వరితగతిన పరిష్కరించాలి

-మున్సిపల్ కమీషనర్


ఖమ్మంకార్పొరేషన్, ప్రభాతవార్త:



మున్సిపల్ కార్యాలయంలో సోమవారం కమిషనర్, శిక్షణ కలెక్టర్ రాధిక గుప్తా గ్రీవెన్స్ డే నిర్వహించడం జరిగింది. గ్రీవెన్స్ డేలో మొత్తం 38 కంప్లైట్స్ వచ్చాయి. వచ్చినటువంటి కంప్లైట్స్ అన్నిటిని త్వరగా పరిష్కరించవలసిందిగా కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది. నీటి పన్ను, నల్ల కనెక్షన్ గురించి వచ్చిన కంప్లైంట్స్ అన్నిటిని తక్షణమే పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. ఎవరికైనా పంపులు రాని ఎడల అటువంటి కంప్లైంట్స్‌ని ఒకటి లేదా రెండు రోజుల్లో ఆ కంప్లైంట్ రెటిపై అయ్యేలా చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది.

## మేయర్‌ను సత్కరించిన మంత్రి పువ్వాడ

ఖమ్మంకార్పొరేషన్, ప్రభాతవార్త:



ఖమ్మం నగర మేయర్‌గా పదవి బాధ్యతుల స్వీకరించి నేటికి రెండు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ వారి క్యాంప్ కార్యాలయం నందు నగర మేయర్ పూనుకోల్లు నీరజని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఉద్యోగ విరమణ పొందిన మహిళ హోంగార్డుకు సన్మానం

ఖమ్మంక్రైం, ప్రభాతవార్త:



ఉద్యోగ విరమణ పొందిన మహిళ హోంగార్డు మేరి గ్రేస్‌ను పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో బాధ్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖకు ఎనలేని సేవలతో పోలీస్ అధికారుల మన్ననలు పొందారని, పోలీస్ కమీషనర్ కొనియాడారు. రిటైర్‌మెంట్ తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదని, మీ విధి నిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో ఆనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. పదవీవిరమణ చేసిన మీరు పోలీస్ కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన సంప్రదించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో హోంగార్డ్ ఆర్ఐఎస్ శ్రీశైలం, ఖమ్మం జిల్లా హోంగార్డ్ ఆఫీసర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మహమ్మద్ రఫీ, ఉపాధ్యక్షుడు బంక శీను, హోంగార్డ్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ.వెంకటేశ్వర్లు, రహీం, రవి, దివ్య తదితర హోంగార్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## బ్రిలియంట్ జూనియర్ కాలేజ్ నందు ఎంసెట్ మోడల్ పరీక్ష

సారపాక ప్రభాతవార్త:
స్థానిక సారపాక బ్రిలియంట్ జూనియర్ కాలేజీ నందు 40 డేస్ షార్ట్ టర్మ్ కోచింగ్ ముగించుకొని విద్యార్థులకు ఎంసెట్ మోడల్ పరీక్ష కండక్ట్ చేయడం జరిగింది. ఈ పరీక్షలో విద్యార్థులు ఆనందోత్సాహకంగా పాల్గొన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బిఎన్ఆర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు పరీక్షపై అవగాహన కల్పించి వారిలోఓ ప్రతిభను ప్రోత్సహించేందుకు ఈ మోడల్ పరీక్ష నిర్వహించామన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు బ్రిలియంట్ ఎసెంట్ కోచింగ్ ఇచ్చినందుకు ఎంతో సంతోషదాయకంగా ఉందని బిఎన్ఆర్ అన్నారు. 10వ తారీకు నుంచి జరగబోయే ఎంసెట్ ఎగ్జామ్‌కు విద్యార్థులకు సలహాలు, సూచనలు చేశారు. గత సంవత్సరం కూడా మంచి ర్యాంక్స్ సాధించి రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో సీట్లు సాధించారని, మీరు కూడా మంచి మార్కులు తెచ్చుకుని క్యాంపస్ ప్లేస్మెంట్ ఉన్న మంచి మంచి కళాశాలలో సీట్లు సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు పేరు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమగ్ర కుల గణన చేపట్టాలి

**బీసీలకు జనాభా ధామాషా ప్రాతిపధికన రిజర్వేషన్లు కల్పించాలి**

**ప్రధాని మోడీ దొంగ**

**విలేకరుల సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరేందర్ గౌడ్**

ఖమ్మం,మే 08, ప్రభాతవార్త:



దేశ వ్యాప్తంగా అన్ని కులాల సమగ్ర కుల గణన నిర్వహించాలని, బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేసన్లు కల్పించాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్‌అన్నారు. సోమవారం ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తవుతున్నా బీసీ కులాల లెక్కిపుం చేపట్టకపోవడం కాంగ్రెస్, బీజేపీ, పార్టీలకు బీసీలపై ఉన్న వివక్షతయే కారణమన్నారు. బీసీ జనాభా దామాష ప్రాతి పధికన రిజర్వేషన్లు లేక పోవడంతో విద్య, ఉద్యోగం, రాజకీయ రంగాలలో సంవత్సరాల నుంచి తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. కేంద్రంలో బీసి మంత్రిత్వ శాఈఖను తక్షణమే ఏర్పాటు చేయాలని,ఓబీసీలు దేశ జనాభాలో 52 శాతం ఉన్నారని, జనాభా లెక్కలు చేసే వరకు బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. పేరుకే బీసలకు కేంద్రంలో విద్య, ఉద్యోగ రంగాలలో 27 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయని చెబుతున్నప్పటికీ నిజానికి కేంద్రంలో అమలవతున్న రిజర్వేషన్లు సగటున 14 శాతమే అని నివేధికలు చెబుతున్నాయని తెలిపారు. ప్రధాని మంత్రి మోడీ బీసీ కాదని, అతను ఒక దొంగ అని ఆరోపించారు. మోడీ ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేస్తుందని, రానున్న ఎన్నికలో బీసీలు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు పొదిల సతీష్ యాదవ్, ఉమ్మడి ఖమ్మం ఇల్లా ప్రధాన కార్యదర్శి యలమందల జగదీష్, యువజన నాయకులు బత్తుల వీరబాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వినయ్ బాబు, భిక్షపతి గౌడ్, అంజనేయ యాదవ్, గణేష్ బాబు, నరేష్, రవీంధర్, జంపాల మల్సూరు, మహేష్, వెంకటేశ్వర్లు, పిచ్చయ్య, నర్సింహారావు పాల్గొన్నారు.

## ఘనంగా నగర మేయర్, మున్సిపల్ కమీషనర్‌ల ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త:



ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయం మేయర్ ఛాంబర్ నందు ఖమ్మం నగర మేయర్ పూనుకొల్లు నీరజ, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభిలు ద్వితీయ వార్షికోత్సవ సందర్భంగా కార్పొరేషన్ పాలకమండలి సభ్యులుతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. కమిషనఱ ఆదర్శ్ సురభి, మేయర్‌కి శాలువాతో సత్కరించి, మొక్కను అందించడం జరిగింది. అనంతరం సుడా చైర్మన్, ఏఎంసీ చైర్మన్, కార్పొరేటర్లు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, కాంట్రాక్టర్లు మార్యాదపూర్వకంగా వారిని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రెండు సంత్సరాల పూర్తి చేసుకొని మూడు సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా ఖమ్మం కార్పొరేషన్‌ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతూ రాష్ట్రంలోనే ఆదర్శ కార్పొరేషన్‌గా తీర్చిదిద్దిన మన రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు పువ్వాడ అజయ్‌కుమార్‌కి ప్రత్యేక ధన్యవాదాలు, శుభాకాంక్షలు తెలిపారు. సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్, ఏఎంసీ చైర్మన్ దోరపెల్లి శ్వేత, సహాయ కమిషనర్ మల్లీశ్వరి, కార్పొరేటర్లు, ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.




## టిబి న్యూట్రియంట్స్ కిట్స్ అందజేత

మణుగూరు రూరల్,మే 08 ప్రభాతవార్త:



మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం హెటేరో సంస్థ అధినేత బండి పార్థసారది రెడ్డి ఇచ్చిన టిబీ న్యూట్రిషన్ కిట్స్‌ను టిబీ వ్యాధి గ్రస్తులకు ఇవ్వడం జరిగిందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ శివకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశాల వర్కర్లలు,ఎన్‌టిఈపి సిబ్బంది పాల్గొన్నారు.

## వివోఏలకు సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు అండగా ఉంటాం

-ఏఐటియూసి,ఆర్ లక్ష్మీనారాయణ

మణుగూరు రూరల్,మే 08 ప్రభాతవార్త:



ఐకేపి,వివోఏ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని వారికి అండగా ఏఐటియూసి నిలుస్తోందని ఏఐటియూసి రాష్ట్ర సమితి సభ్యులు ఆర్.లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం మణుగూరు మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఐకేపి కార్మికులు చేస్తున్న నిరవదిక సమ్మెను సందర్శించి మద్దతు తెలిపారు. గత 22 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా వివోఏలు ఆందోళన నిరవదిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఎమ్మెల్యేల,ఎంపీల జీతాలు లక్షల రూపాయలు పెంచుకుని, చట్టాలు చేసుకునే ప్రభుత్వాలు పేదవారు ప్రజల కోసం పని చేసే వివోఏ,ఐకేపి కార్మికులకు మాత్రం రూ.130 వేతనం ఇస్తున్నారన్నారు. సుప్రీంకోర్టు గైడ్‌లైన్ ప్రకారం కనీస వేతన ం చట్టం అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిరవదిక సమ్మెకు సిపిఐ పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుదాకర్,జక్కుల రాజబాబు,సీతారాములు పాల్గొని మద్దతు తెలిపారు.

## బిటిపిఎస్‌లో ఘనంగా ఈద్ మిలాద్

మణుగూరు రూరల్,మే 08 ప్రభాతవార్త:



మణుగూరు భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లో పని చేసే ముస్లీం ఉద్యోగుల ఆధ్వర్యంలో పరిపాలన విభాగపు ఆవరణలో అత్యంత ఘనంగా ఈద్ మిలాద్ కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిటిపిఎస్ చీఫ్ ఇంజనీర్ బిచ్చన్న పాల్గొని మాట్లాడారు.. కులమతాలకు అతీతంగా మానవులందరూ సమానమేనని పవిత్ర ఖురాన్ గ్రంధం బోదిస్తుందన్నారు. అనంతరం బిటిపిఎస్ ముస్లీం ఉద్యోగులు చీఫ్ బిచ్చన్నకు ఖురాన్ బహుకరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ అల్తాఫ్ ఉన్నిసా,జైబునీసా బేగం,జానిబేగం,అక్తర్ హుస్సేన్,అన్ని యూనియన్,అసోసియేసన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పినపాక నియోజకవర్గం ప్రజలకు తీపి కబురు

-మణుగూరు బెళగవి రైలు తిరిగి ప్రారంభం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



రవాణ సౌకర్యాలు అందుబాటులో లేక పినపాక ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పినపాక నియోజకవర్గ బీజేపీ ఇంచార్జి జాడి దేవేంద్ర వరప్రసాద్ విజ్ఞప్తితో బండిసంజయ్ కేంద్ర రైల్వే శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో మణుగూరు బెళగని ఎక్స్‌ప్రెస్ రైలును తిరిగి ప్రారంభించడం జరిగిందని జాడి దేవేంద్ర వరప్రసాద్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఈ రైలు సోమవారం నుండి మణుగూరు నుండి మధ్యాహ్నం 3:40 నిముషాలకు బయలుదేరి రాత్రి 10:30కు సికింద్రాబాద్ చేరుకుంటుందని, తిరిగి సికింద్రాబాద్ నుండి ఉదయం 5:25కు బయలు దేరి, మధ్యాహ్నం 1 గంటకు మణుగూరు చేరుకుంటుందని, ఈ రవాణా సౌకర్యంతో భద్రాద్రికొత్తగూడెం ప్రాంతానికి చెందిన కేటీపీఎస్, బీటీపీఎస్, కోల్ మినేస్, హెవీ వాటర్ ప్లాంట్, పేపర్ బోర్డ్ ఉద్యోగులతో పాటు భద్రాచలం శ్రీ రామచంద్రా స్వామి దైవ దర్శనానికివచ్చే భక్తులకు సులభతరం అవుతుంది అని ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, పినపాక నియోజకవర్గం బీజేపీ ఇంచార్జి జాడి దేవేంద్ర వరప్రసాద్, అసెంబ్లీ కన్వీనర్ పున్నం బిక్షపతి, రాష్ట్ర కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి ఏనుగుల వెంకటరెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ మసుకు శ్రీనివాస్‌రెడ్డి, బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కేశ గాని శ్రీనివాస్ గౌడ్, పినపాక అసెంబ్లీ ఫుల్ టైమర కొండ్రు ప్రభాకర్ తదితరులు పాల్గొని కేంద్రప్రభుత్వానికి ధన్యవాదములు తెలిపారు.

## ఐకేపీ వివోఏల సమ్మె మరింత ఉధృతం చేస్తాం

సిఐటియు నాయకులు కొమరం కాంతారావు

కరకగూడెం,ప్రభాతవార్త:



ప్రజల మద్దతుతో ఐకేపీ వివోఏల సమ్మె మరింత ఉధృతం చేస్తామని సిఐటియు నాయకులు కొమరం కాంతారావు తెలిపారు.కరకగూడెం మండల కేంద్రంలోని సమ్మె శిబిరం వద్ద సోమవారం వివిధ ప్రజా సంఘాలతో వెంకన్నఆధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివోఏల దీర్ఘకాలికసమస్యలను పరిష్కరించాలని 22 రోజులుగా సమ్మె నిర్వహిస్తుంటే ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని,కార్మికులు చాలీచాలని వేతనాలతో అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని నెరవేర్చడంలో విఫలమైందని పేర్కొన్నారు.ఇప్పటికైనా ఇచ్చిన హామీఅమలు చేయాలని అదే విదంగా ఐకేపీ వివోఏలకు ఉద్యోగ భద్రత,ఇన్సూరెన్స్,ప్రమాద భీమా,పిఎఫ్,గ్రాడ్యూటీ ఇవ్వాలని డిమాండ్‌చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్మికుల సంఘం మండల అద్యక్షుడు ఇల్లెందుల పిచ్చయ్య,మధ్యాహ్న బోజన కార్మికుల నాయకురాలు పోలెబోయిన పార్వతి,కొమరం అనసూర్య, లక్ష్మి, శాంత, సమ్మక్క,జగదాంబ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

భద్రాచలం క్రైం ప్రభాతవార్త:



భద్రాచలం టౌన్ పోలీస్ పరిధిలో సోమవారం రోడ్డు ప్రమాదం చోటు చేసు కుంది. పట్టణంలోని బ్రిడ్జి సెంటర్ వద్ద సోమవారం ఉదయం ద్విచక్ర వాహనాన్ని డీసీఎం వ్యాన్ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో లకావత్ బేబి శాలిని(33) అనే మహిళ అక్కడిక్కడే మృతి చెందింది. స్థానికుల కథనం ప్రకారం బూర్గంపహాడ్ మండలంలోని ఇరవేండి గ్రామానికి చెందిన లకావత్ శ్యామ్ అతని భార్య లకావత్ బేబి శాలిని టాపీ పనులు చేస్తు జీవనాన్ని సాగిస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం కూడా టాపీ పని చేసేందుకు వీరిద్దరు ద్విచక్ర వాహనంపై భద్రాచలం వెళ్తున్న సమయంలో బ్రిడ్జీ దాటిన తరువాత ఉన్న స్పీడ్ బ్రెకర్ వద్ద శ్యామ్ తన వాహనాన్ని నెమ్మదిగా నడిపే క్రమంలో బ్రెక్ వెయగా, వెనుక వైపు నుంచి వచ్చిన డిసిఎం వ్యాణ్ అదుపుతప్పి శ్యామ్ నడుపుతున్న ద్విచక్ర వాహనాన్ని వేగంగా ఢీ కొట్టింది. ఈ క్రమంలో శాలిని అక్కడికక్కడే మృతి చేందగా, శ్యామ్ చిన్న చిన్న గాయాలతో బయటపడ్డాడు. అనంతరం డీసీఎం వాహానాన్ని పోలీసులు స్థానిక పోలీస్ స్టేషన్‌కి తరలించారు. వృతిరాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

## జేపిఎస్‌లను వెంటనే రెగ్యులరైజ్ చేయాలి

మహాముత్తారం, మే 8, ప్రభాతవార్త

మహాముత్తారం మండలంలో చేపట్టిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నిరవధిక సమ్మె సోమవారంకు 11వ రోజుకు చేరుకుంది. పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేస్తామన్న ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలుపుకోవాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులు బతుకమ్మను ఆడి నిరసన వ్యక్తం చేశారు. కాగా ఎంపిపి రత్నం సుబద్ర, యంపిడిఓ పెద్ది ఆంజనేయులు, ఆయా గ్రామాల మహిళా సర్పంచ్‌లు పంచాయతీ కార్యదర్శులకు మద్ధతు ప్రకటించారు.

## బతుకమ్మ ఆడి నిరసన వ్యక్తం చేసిన కార్యదర్శులు

కాటారం, మే 8, ప్రభాతవార్త

జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల క్రమబద్దీకరణ కోసం చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారంతో 11వ రోజుకు చేరుకుంది. ఈమేరకు రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు బతుకమ్మ ఆటలాడి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ..గత నాలుగు సంవత్సరాలుగా చాలిచాలనీ జీతాలతో వెట్టిచాకిరి చేస్తూ, గ్రామ పంచాయతీల అభివృద్ధికై, తమ కుటుంబాలను సైతం వదిలి కృషి చేసినట్లు వెల్లడించారు. అదేవిధంగా జాతీయ స్థాయిలో గ్రామ పంచాయతీలకు మంచి గుర్తింపు తీసుకు రావడం జరిగిందన్నారు. జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులరైజ్ చేసి తగిన గుర్తింపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల అధ్యక్షుడు నాగరాజు, ప్రధాన కార్యదర్శి రాకేష్, రజిత, అపర్ణ, కృష్ణవేణి, సునీత, జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి సునీల్ రెడ్డి పరామర్శ

కాటారం, మే 8, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రానికి చెందిన బొంతల పోషయ్య ఇటీవల అనారోగ్యంతో మరిణించగా వారి కుటుంబ సభ్యులను బిజేపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి పరామర్శించారు. మృతుని ఆత్మశాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈపరామర్శలో వారివెంట బిజేపి మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పూసాల రాజేంద్రప్రసాద్, గంట అంకయ్య, బొంతల రవీందర్, పూర్ణచందర్ తదితరులు ఉన్నారు.



## మినీ మహానాడును జయప్రదంచేయండి

ఇల్లెందు అర్బన్, మే 8 ప్రభాతవార్త :



నేడు జరిగే మహబూబాబాద్ పార్లమెంట్ మినీ మహానాడును విజయవంతం చేయాలని తెదేపా ఇల్లెందు నియోజకవర్గ కో ఆర్డినేటర్ ముద్రగడ వంశీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టి రామారాదు శతజయంతిని పునస్కరించుకొని ములుగు లీలా పంక్షన్‌హాల్లో నిర్వహించే మిని మహానాడులో ఇల్లెందు నియోజకవర్గంలోని కామేపల్లి, టేకులపల్లి, ఇల్లెందు, గార్ల, బయ్యారం మండలాల కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని వాజయవంతం చేయాలని కోరారు.

## ఇల్లెందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బాధ్యతలు స్వీకరణ



ఇల్లెందు, ప్రభాతవార్త :

ఇల్లెందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. భద్రాద్రి కొత్తగూడెం పీడీఎం జడ్జి బి.రామారావు నుంచి బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఇల్లెందు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మామిడి సత్యప్రకాష్, వైస్ ప్రెసిడెంట్ భూక్య రవికుమార్‌నాయక్, జనరల్ సెక్రటరీ సువర్ణపాక సత్యనారాయణదొర, జాయింట్ సెక్రటరీ కీర్తి కార్తీక్, ట్రెజరర్ కె.ఉమామహేశ్వరరావు, పుష్పగుచ్ఛం ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఇల్లెందు కోర్టు హాల్‌లో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పరిచయ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు పరిచయమయ్యారు. ఈ సందర్భంగా న్యాయమూర్తిని శాలువాతో సత్కరించారు. ఏపీపీలు రచిత, కుంట శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది, న్యాయవాద గుమస్తాలు పాల్గొన్నారు.

## టిఏజిఎస్ రాష్ట్రకమిటి సభ్యుడిగా చింతబాబు

గార్ల, మే8 ప్రభాతవార్త:

తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్రకమిటి సభ్యుడిగా మండలపరిధి నగరం గ్రామానికి చెందిన చింతబాబు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సోయవారం సంఘం ఒకప్రకటనలో తెలిపారు. ఈనెల5, 6తేదీలలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలంలో జరిగిన టిఏజిఎస్ రాష్ట్రమహసభలో బాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని పెర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచి రాష్ట్రకమిటి సభ్యునిగా ఎన్నిక చేసిన రాష్ట్రకమిటికి బాబు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన పోడుసాగుదారులకు హక్కుపత్రాలను ఇవ్వాలని, గిరిజనచట్టాలను పటిష్టంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అడవులను, గనులను, అడవిసంపదను కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టే ప్రయత్నాలు బిజెపి ప్రభుత్వం మానుకోవాలనిహితవు పలికారు.

## బతుకమ్మ ఆటపాటలతో విఓఏల నిరసన



గార్ల, మే8 ప్రభాతవార్త:

తెలంగాణ ఐకెపి విఓఏ ఉద్యోగుల సంఘం సిఐటియు ఆద్వర్యంలో 22వరోజుకు చేరుకున్న నిరవధిక సమ్మేలో భాగంగా సోమవారం 46మంది విఓఏలు బతుకమ్మ ఆట, పాటలతో స్థానిక నెహ్రు సెంటర్‌లో విన్నూత్న రీతిలో నిరసన తెలిపారు. కనీసవేతనం 26వేలుకుపెంచి ఉద్యోగభద్రత కల్పించాలని, సెర్ఫ్‌నుండి గుర్తింపుకార్డులు ఇవ్వాలని, 10లక్షలు భీమాసౌకర్యం, అర్హత ఉన్న విఓఏలను సిసిలుగా నియమించాలని నినాదాలు చేస్తు ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో కందునూరి శ్రీనివాస్, విఓఏల సంఘం మండల కార్యదర్శి మోడెంవినోద, కోశాధికారి అనిత, విఓఏలు తాళ్ళూరి కల్పన, మనోహర్, శారధ, స్వాతి, వీరలక్ష్మి, జి.లక్ష్మి, జ్యోతి, సునిత, స్వర్ణ, శ్రీజ, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

## పర్యావరణ అనుకూల నార సంచుల పంపిణీ

ఇల్లెందు, ప్రభాతవార్త :



సింగరేణి ఇల్లెందు ఏరియా ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఏరియా జీఎం ఎం.షాలేమురాజు 113వ వారం కార్యక్రమం కార్పోరేట్ సామాజిక బాధ్యతగా పర్యావరణ అనుకూలమైన నారా సంచులను సోమవారం పంపిణీ చేశారు. సింగరేణి వ్యాప్తంగా పర్యావరణ పరిశుభ్రత ఆవశ్యకతను చాటుతూ ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మాణం కోసం సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ప్లాస్టిక్ వస్తువులను పూర్తిగా నిషేదించాలని, నవసమాజ నిర్మాణానికి కృషి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి సహకరించాలని కోరారు. 112వ వారం ఉద్యోగులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన ఉద్యోగులకు బహుమతులు అందజేశారు. అనంతరం ఉద్యోగులకు నార సంచులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం మల్లారపు మల్లయ్య, అధికారుల సంఘం అధ్యక్షుడు పి.శ్రీనివాసు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సాయిస్వరూప్, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్‌లు పాల్గొన్నారు.

## కారుణ్య నియామకాల కొరకు ముఖాముఖి నిర్వహణ

ఇల్లెందు, ప్రభాతవార్త :



సింగరేణి ఇల్లెందు ఏరియాలో సోమవారం కారుణ్య నియామకాల కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఇద్దరు ఉద్యోగుల వారసులకు ఎస్వోటూ జీఎం కార్యాలయంలో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్వోటూజీఎం మల్లారపు మల్లయ్య మాట్లాడుతూ ఇల్లెందు ఏరియా నుంచి కారుణ్య నియామకాల కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఇద్దరు ఉద్యోగుల వారసులకు వారి కుటుంబ సభ్యులు, సాక్షుల సమక్షంలో ఇంటర్యూ నిర్వహించినట్లు వెల్లడించారు. వారిలో ఒక ఉద్యోగి లామ్‌సమ్ తీసుకోవాడానికి అంగీకరించగా, మరొక ఉద్యోగి మంత్లీ మానిటర్ కాంట్రిబ్యూషన్ తీసుకోవడానికి అంగీకరించారని వారి అన్ని వివరాలు నమోదు చేశామని తెలిపారు. కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, డీజీఎం ఫైనాన్స్ బి.రామచంద్ర, ఎస్ఈ సివిల్ డాక్టర్ ఆదినారాయణ, డీవైపీఎం పర్సనల్ జి.శ్రీహరి, అసిస్టెంట్లు జి.రవి, పప్పి, ప్రజ్వల పాల్గొన్నారు.

## నేడు ఇల్లెందు మండల బీఆర్ఎస్ ఆత్మీయ సమేళనం

ఇల్లెందు, ప్రభాతవార్త :



నియోజకవర్గ పరిధిలోని ఇల్లెందు మండల బీఆర్ఎస్ ఆత్మీయ సమేళన కార్యక్రమం మంగళవారం నిర్వహించను న్నట్లు బీఆర్ఎస్ ఇల్లెందు మండల అధ్యక్షుడు శీలం రమేష్ తెలిపారు. ఇల్లెందు మండలం బొజ్జాయిగూడెం సమీపంలోని సమ్మక్క-సారలమ్మ గద్దెల సమీపంలోని ఎస్ఆర్ గార్డెన్స్‌లో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయతీల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యువజన విభాగం వారు సకాలంలో విధిగా పాల్గొని ఆత్మీయ సమేళనాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## హజ్ యాత్రకు ఎన్నికైన వారికి సన్మానం



ఇల్లెందు, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ద్వారా హజ్ యాత్రకు సౌదీ అరేబియాలోని మక్కాకు ఎన్నికైన వారిని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ తన క్యాంపు కార్యాలయంలో సోమవారం సన్మానించారు. టేకులపల్లి మండలానికి చెందిన ఎండీ షబీర్, సుబేదా బేగం దంపతులు హజ్ యాత్రకు వెళ్లేందుకు ఎన్నికయ్యారు. షబీర్ దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టేకులపల్లి మండలం బేతంపూడి దర్గా కమిటీ సభ్యులు, ఎండి హాజి, నబి, షకీల్, ఇలియాజ్, ఎంఏ ఖయ్యూం, జాని, ఘాజి తదితరులు పాల్గొన్నారు.




## నిరుద్యోగ సభకు ఇల్లెందు నాయకులు



ఇల్లెందు ప్రభాతవార్త:

హైదరాబాద్‌లో జరగనున్న కాంగ్రెస్ నిరుద్యోగ సభకు ఇల్లెందు నుంచి కాంగ్రెస్ నాయకులు భారీగా బయల్దేరారు. ఇల్లెందు నియోజకవర్గ నాయకులు డాక్టర్.రవి ఆధ్వర్యంలో నాయకులు సోమవారం ఉదయాన్నే కాంగ్రెస్ శ్రేణులతో వెళ్లారు. మార్గమధ్యంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గప్రసాద్, టీపీసీసీ ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వర్‌రావులను కలుసుకుని అందురూ కలసీ భారీ కాన్వాయ్‌తో వెళ్లినట్లు తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహించే ఈ నిరుద్యోగ సభతో రాష్టంలో పెనుమార్పులు సంభవిస్తాయని నిరుద్యోగ యువత తెలంగాణ రాష్టం నిరుద్యోగుల పట్ల వ్యవహరిస్తున్న వైఖరిని కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంకగాంధీ, ఇతర నాయకులు తెలియజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు కాంగ్రెస్ నాయకులు బాణాల శ్రీనివాస్, పసిక తిరుమల్, మాజీ కౌన్సిలర్ కృష్ణ, కృష్ణ గౌడ్, ఇబ్రహీం, కమల, ఆనంద్, సత్యనారాయణ, ఖాదర్, రవి, ఖాసీం, సాయి, లక్ష్మణ్‌రావు తదితరులు వెళ్లారు.

## లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



ఇల్లెందు ప్రభాతవార్త:

రాష్టంలో నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఓ వరంలా మారిందని ముఖ్యంగా ఇల్లెందు నియోజకవర్గంలో ఇల్లెందు ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ అర్హులైన అందరికీ అందజేస్తున్నారని 16వ వార్డు కౌన్సిలర్ గిన్నారపు రజిత అన్నారు. సోమవారం వార్డులో సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏ రాష్టంలో లేని విధంగా తెలంగాణ రాష్టంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి పేదోడికి అందాల్సిన సంక్షేమ పథకాలన్నింటిని సకాలంలో అందిస్తూ అండగా నిలుస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలతో పాటు పేదల కష్టసుఖాలను తెలుసుకునేందుకు తానే స్వయంగా వెళ్లి భరోసా కల్పిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో షేక్.చాంద్‌పాషా, గోరంట్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## 22వ రోజుకు చేరుకున్న వీవోఏల సమ్మె



ఇల్లెందు ప్రభాతవార్త:

గడిచిన 22 రోజుల తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఐకేపి వీవోఏలు చేస్తున్న సమ్మెను ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమని సీఐటీయూ జిల్లా నేత అబ్దుల నభి అన్నారు. సోమవారం 22వ రోజు సమ్మెను ఆయన ప్రారంభిస్తూ మాట్లాడారు. కనీస వేతనం 26వేలు, అర్హులైన వారిని సీసీలు పదోన్నతి కాల్పించాలని ఇతర డిమాండ్లను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని లేని పక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నవ్య, మోతిలాల్,ప్రనమీల, పాపారావు, వసంతరావు, సుల్తానా, లీలావతి, వసంత, సునీత, రమేశ్, వెంకటలక్ష్మి, ధనలక్ష్మి పాల్గొన్నారు.

# అభిషేక విగ్రహాలను సమర్పించిన విజయమారుతీశర్మ

*దమ్మపేట రూరల్ ,మే 8 ప్రభాతవార్త :*

స్థానిక వేణుగోపాలస్వామి ఆలయంలో అభిషేక విగ్రహాలను, పూజా సామాగ్రి వస్తువులను, పంచలోహ విగ్రహాలను, రాగి వస్తువులను పట్టణానికి చెందిన ప్రముఖ వేదపండితులు కామవరపు విజయమారుతీశర్మ సోమవారం వేణుగోపాలస్వామి ఆలయకమిటీ సభ్యులకు అందించారు. వీటిని వైస్ యంపిపి దారా మల్లికార్జునరావు చేతులుమీదుగా కమిటీ వారికి అందజేశారు. ఈ నెల 15 వతేదీన శిధిలావస్థలో ఉన్న వేణుగోపాలస్వామి ఆలయ ధ్వజస్థంబాన్ని తొలగించి, మరలా దాని స్థానంలో నూతన ధ్వజాన్ని ఏర్పాటు చేయుటకు ఈ నెల 31 వతేదీని ఖరారు చేశారు. ఇందుకు గాను వేదపండితులచే ఆగమశాస్త్రం ప్రాకారంగా ధ్వజాన్ని పున: ప్రతిష్ట చేయనున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం అంతర్జాతీయ అవార్డు గ్రహీత విజయమారుతీ శర్మ పండిత బృందం ఆధ్వర్యంలో ధ్వజస్థంభం క్రింది భాగంలో ప్రాణప్రతిష్ట చేయనున్న కూర్మ యంత్రం, మత్స్య యంత్రం, వాస్తు యంత్రాలను ప్రముఖ జ్యోతిష్య, వాస్తు రత్న బిరుదాంకితులు వేదపండితులు విజయమారుతీశర్మ ప్రత్యేక పూజలు చేయడం ఆరంభించారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ ఇట్టి యంత్రాలకు నేటి నుండి పక్షం రోజులవరకు నియమ నిష్టలతో , ప్రముఖుల పాండిత్య మంత్రోశ్చరణతో పూజలు చేయబడతాయని అన్నారు. ఆలయ ప్రధాన ముఖద్వార భాగంలో అమర్చబడిన కానుకల హుండీ క్రింది భాగంలో అతి శక్తివంతమైన కుబేరయంత్రాన్ని ప్రాణ ప్రతిష్ట చేసినట్లైతే అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయనే నానుడి చరిత్ర ద్వారా అవగతమవుతుంది. దీనిని కూడా ప్రత్యేక పూజా కార్యక్రమాలతో ప్రాణ ప్రతిష్ట చేయాలని సంకల్పించినట్లు పేర్కొన్నారు. గ్రామస్థులు ధ్వజస్థంభ ప్రతిష్ట సందర్భంగా వారి వారి ఇంట ఉన్న ఆడపడుచులను స్వాగతించి సత్కరించుకునే సాంప్రదాయలన్ని పాటించడం వలన గ్రామాలకు శాంతి సౌఖ్యాలు చేకూరతాయని శాస్త్రాలు వెల్లడిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వైస్ యంపిపి దారా మల్లికార్జునరావును పూలమాలతో అలంకరించి శాలువాతో గౌరవసత్కారం చేశారు. కార్యక్రమంలో ఆలయకమిటీ చైర్మన్ పసుమర్తి వీరేశ్వరరావు, సత్యనారాయణ, మహంకాళి సత్యనారాయణ, సతీష్, సొసైటీ డైరెక్టర్ చిన్నశెట్టి సత్యనారాయణ,దారా యుగంధర్, దారా శ్రీనివాస్, భీమవరపు శ్రీనివాస్, చామర్తి కబర్థి కుమార్ శాస్త్రి, నజీముల్లా, దారా తాతారావు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా అవసరాల కోసమే రూ.40 కోట్లతో అభివృద్ధి పనులు

**ఎనిమిది గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**

*కామేపల్లి, మే 8 ప్రభాతవార్త:*

అభివృద్ధి సంక్షేమ రంగంలో తెలంగాణ సర్కార్ యావత్ దేశానికే ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్,ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియనాయక్ అన్నారు.కామేపల్లి మండలంలో మంత్రి పువ్వాడ,ఎమ్మెల్యే హరిప్రియ సోమవారం విస్తృతంగా



పర్యటించారు.సుమారు రూ.40కోట్లతో చేపట్టనున్న పలు పనులను ప్రారంభించి పలు పనులకు శంఖుస్థాపనలు కూడా చేశారు.రాయిగూడెం గ్రామంలో రూ. 3కోట్లతో రాయగూడెం, రుక్కితండా మీదుగా బండిపాడు వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.బర్లగూడెం గ్రామం నుండి కొత్తతండా రోడ్డు వరకు రూ.1.05కోట్లతో నిర్మించిన బీటీ రోడ్డును ప్రారంబోత్సవం చేశారు.గోవింద్రాల గ్రామం కోయచెలక నుండి కమలాపురం రోడ్డు వరకు రూ.60లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.నెమలిపురం గ్రామంలో నెమలిపురి, నెమలిపురి తండా వరకు రూ.49లక్షలతో నిర్మిచనున్న బీటీ రోడ్డును ప్రారంబోత్సవం చేశారు.పింజరమడుగు గ్రామం పింజరమడుగు, నెమలిపురం వరకు రూ.2.10 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన



చేశారు.హరిచంద్రపురం గ్రామంలో శ్రీరాంనగర్ తండాకు వెళ్ళేందుకు రూ.1.75కోట్లతో నిర్మించిన బీటీ రోడ్డును ప్రారంబోత్సవం చేశారు. మర్రిగూడెం గ్రామం మర్రిగూడెం నుండి కెప్టెన్ బంజర వరకు రూ.3.10కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.పాత లింగాల గ్రామం జాస్తిపల్లి నుంచి పాత లింగాల వరకు రూ.3కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.కొత్తలింగాల గ్రామం ఖమ్మం, ఇల్లందు రోడ్డు నుండి జాస్తిపల్లి వరకు రూ.1.15కోట్లతో చేపట్టిన బీటీ రెన్యూవల్ పైలాన్‌ను మంత్రి పువ్వాడ అవిష్కరించారు.అనంతరం కోట మైసమ్మ అమ్మవారిని దర్శించుకొని ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం కోసం రూ.కోట్లను ఖర్చు చేస్తుందని, ముఖ్యంగా ప్రజలకు అవసరం అయ్యే మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించామని మంత్రి పేర్కొన్నారు.ప్రజల కోసం రూ.కోట్లతో చేపడుతున్న అభివృద్ధి పనులే తమ పనితీరుకు నిదర్శనమని వారు పేర్కొన్నారు. ప్రజలను అన్ని సౌకర్యాలు కల్పించి వారి సమస్యలు పరిష్కరించడమే తమ ప్రధాన కర్తవ్యమని మంత్రి అన్నారు.రహదారుల విస్తరణ, అంతర్గత రోడ్లో నిర్మాణం వంటి అనేక పనులను చేపట్టామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్, డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం,ఆర్డీవో రవీంద్రనాథ్, ఎంపీపీ బానోత్ సునీతరాందాస్, ఎంపీడీవో కె.విజయభాస్కర్‌రెడ్డి, తహాశీల్దార్ కోట రవికుమార్, పీఆర్ ఏఈ వాసు, ఆర్‌అండ్‌బి ఏఈ వరప్రసాద్, ఐటీడీఏఈ మహేందర్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు ధనియాకుల



హన్మంతరావు,జిల్లా నాయకులు వడియాల కృష్ణారెడ్డి, మూడు కృష్ణప్రసాద్ నాయక్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, ఎంపీటీసీలు మల్లెంపాటి నర్సింహారావు, సునీత, వైస్ ఎంపీపీ అజ్మీర విజయలక్ష్మీ, కొత్త లింగాల కోట మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ మల్లెంపాటి శ్రీనివాసరావు, మల్లెంపాటి శేషగిరిరావు, కీసర విష్ణువర్ధన్‌రెడ్డి, ఎల్లమద్ది నర్సింహారావు,ఉప్పలపాటి శ్రీనివాసరావు, రాయల చిన్న వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు జె.లూసీ, అజ్మీర రామదాస్ నాయక్,గుంపెనపల్లి అనంత రాములు, బి.రవి,సామ మోహన్‌రెడ్డి,కె.భాస్కర్‌నాయక్, అజ్మీర రాజునాయక్, గుండ్ల రవిబాబు, గండమాల చందర్‌రావు, కన్నమాల రాంబాబు, ఏడీఏ ఎ.శ్రీనివాసరావు, ఏవో బి.తారాదేవి, మిషన్ భగీరథ ఏఈలు ఎం.చిరంజీవి, బి.సతీష్, వర్స్ ఇన్స్‌పెక్టర్ అంజం రాజు, ఎంపీఓ జి వీ ఎ స్ , ఏ ఇ ఎ ో ల ం బి.జగదీష్,బి.మహేష్,కె.ప్రతిభ, షేక్ మున్నీ,ఉపసర్పంచ్ బత్తుల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిహెచ్‌సికి మరో ఇద్దరు వైద్యుల నియామకం

*అశ్వారావుపేట రూరల్, మే 8 ప్రభాతవార్త:*

అశ్వారావుపేటలో గల కమ్యునిటి హెల్త్ సెంటర్‌కి మరో ఇద్దరు వైద్య నిపుణులు నియామకం కాబడ్డారు. గైనికాలజిస్ట్, అనెస్థతిస్ట్ విభాగపు వైద్య నిపుణులు సోమవారం స్థానిక వైద్యశాలలో ఉత్తర్వుల పత్రాలను అందజేసి విధుల్లో చేరారు. ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తేవాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి కెసిఆర్, ఆరోగ్య మంత్రి హరీష్‌లను కలిసి వినతులు అందజేశారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్, డిసిహెచ్‌ఎస్ రవిబాబుల సహకారంతో ఇప్పటికే సిహెచ్‌సి రూపురేఖలు మారాయి. సిహెచ్‌సిలో వైద్య నిపుణుల పర్యవేక్షణలో 24గంటల వైద్య సేవలు అందుబాటులోకి రాగా మరలా ఇప్పుడు ఇద్దరు నియామకం జరిగింది. ప్రధాన రోడ్డు నుండి హాస్పిటల్ భవనం వరకూ సిసి రోడ్డు నిర్మాణం చేపిస్తుండగా ప్రస్తుతం రోడ్డు పనులు జరుగుతున్నాయి.






## విఓఏల సమ్మెతో స్తంభించిన ఐకెపి



*దమ్మపేట రూరల్ ,మే 8 ప్రభాతవార్త :*

గత 22 రోజులుగా తమ న్యాయమైన డిమాండ్లను తీర్చాలని రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన చేపట్టిన గ్రామదీపికల సమ్మెతో ఐకెపి లో ఉన్న సంబందిత వ్యవహారాలు నత్తనడకన కొనసాగుతున్నాయి. డ్వాక్రా మహిళలు బ్యాంకులలో రుణాలు పొందాలన్నా, వాటిని తిరిగి చెల్లించాలన్నా వచ్చీ రాని చదువులతో డ్వాక్రా సభ్యులు తికమకలు పడుతున్నారని, వాటిని రికార్డు పరంగా దృవీకరణ చేయడంలో అలసత్వం ఏర్పడుతుందని కొందరు డ్వాక్రా సంఘాలు మండిపడుతున్నాయి. ఇప్పటికే గ్రామదీపికలు నిరసన చేపట్టి 22 రోజులు కావస్తుందని, ఇంతవరకు ప్రభుత్వం ఎటువంటి స్పందన లేదని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. మరొక వైపు కొందరు జూనియర్ గ్రామకార్యదర్శులు చేస్తున్న సమ్మె వలన కూడా గ్రామాలలో ఎక్కడి వ్యవస్థ అక్కడే నిలిచిపోయిన పరిస్థితి కనిపిస్తుంది. దాదాపుగా రాష్ట్ర ంలో 19000 మంది గ్రామదీపికలు ఐకెపిలో తమవిధులను నిర్వహిస్తున్నారు. వీరికి సరైన జీతం ఇవ్వడంలేదంటూ, కనీసం నెలకు 26 వేలు అందించాలని,సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని తదితర డిమాండ్లతో నిరసన చేపట్టారు. అదే విదంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 9500మంది జూనియర్ గ్రామకార్యదర్శులు కూడా తమను రెగ్యులర్ చేయాలని, జీతాలు సక్రమంగా అందదించాలని తదితర డిమాండ్లతో సమ్మెకు దిగడంతో గ్రామాలలో పారిశుద్యం, ఐకెపిలలో డ్ర్వాక్రా మహిళల సమస్యలు పేరుకుపోతున్నాయి. వీటిపై ముఖ్యమంత్రి సకాలంలో స్పందించి నిర్ణయం తీసుకోవాలని వివిద ప్రజా సంఘాల నేతలు, ప్రతిపక్ష నేతలు డిమాండ్ చేస్తున్నారు

## మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే మెచ్చా



*అశ్వారావుపేట రూరల్, మే 8 ప్రభాతవార్త:*

ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సోమవారం మండలంలో సుడిగాలి పర్యటన చేసి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మామిళ్లవారిగూడెం గ్రామానికి చెందిన రామినేని బోసుబాబు ఇంట్లో రెండు రోజుల క్రితం గ్యాస్ సిలెండర్ లీక్ అయి అగ్నిప్రమాదం జరిగింది. దీంతో వారి ఇంటికి వెళ్ళిన మెచ్చా సంఘటనా స్థలాన్ని పరిశీలించి భద్రాచలం హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బాధితులను ఫోన్ ద్వారా మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించే విధంగా డాక్టర్‌తో మాట్లాడతానని ఎలాంటి అవసరం ఉన్నా వెంటనే సంప్రదించాలని తెలిపారు. సున్నంబట్టి గ్రామానికి చెందిన నాయకులు వగ్గెల కృష్ణమూర్తి ఇటీవల మరణించగా సోమవారం ఆయన చిత్రపటానికి మెచ్చా పూలమాలలు వేసి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, దమ్మపేట జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, బిఆర్‌ఎస్ నాయకులు మందపాటి మోహన్‌రెడ్డి, బిర్రం వెంకటేశ్వరావు, యాట్ల మహేశ్వరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

*అశ్వారావుపేట రూరల్, మే 8 ప్రభాతవార్త:*

మండలంలోని పలువురు లబ్దిదారులకు కల్యాణలక్ష్మి పథకం ద్వారా మంజూరైన చెక్కులను నేడు(మంగళవారం) ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు చేతుల మీదుగా పంపిణీ చేస్తారని తహాశీల్దార్ విల్సన్ పేర్కొన్నారు.

# మొట్లగూడెం రహదారికి మోక్షమెన్నడో..?

*-తేలిన కంకర -గుంతలమయమైన రోడ్డు-అండర్ బ్రిడ్జికింద నిలిచిన వరద నీరు-ఆదివాసీల ప్రాంతాన్ని పట్టించుకోరా..?*

**కారేపల్లి, ప్రభాతవార్త, మే 8**

కొన్ని సంవత్సరాలుగా సక్రమమైన రహదారి లేక ఆదివాసీ ప్రాంతాల ప్రజలు ఈ మార్గంలో నడవాలంటే ప్రాణసంకటంగా మారింది. కోట్లాది రూపాయలు వ్యయం చేస్తున్నామని ఐటిడిఎ తెలుపుతున్నా ఈ రహదారి మార్గం వారికి కనిపించకపోవడం విస్మయం కలిగిస్తుంది.





మాణిక్యారం నుండి మొట్లగూడెం వరకు గల 5 కిమీ రహదారి మార్గం దుస్థితి ఇది. సింగరేణి మండలం మాణిక్యారం నుండి మొట్లగూడెం ద్వారా భద్రాద్రి కోత్తగూడెం జిల్లా రహదారి మార్గానికి అనుసంధానంగా ఉంటుంది. ఈ ప్రాంతంలో సుమారు వెయ్యి గిరిజన ఆదివాసీ కుటుంబాలు నిత్యం ఇల్లందు, ఖమ్మం ప్రాంతాలకు రాకపోకలు కొనసాగిస్తూ ఉంటారు. మెటల్ రహదారి నిర్మాణం చేపట్టి సంవత్సరాలు దాటుతున్న క్రమంలో ప్రస్తుతం కంకర లేచిపోయి గుంతలు పడటంతోపాటు గోతుల మయమై అధ్వాన్నంగా తయారైంది. ఈ 5 కిమీ రహదారి మార్గం బిటి నిర్మాణం పూర్తియితే ఈ ప్రాంత ప్రజలు ఖమ్మం ఇతర ప్రాంతాలకు వెళ్లటానికి సులబతరం అవుతుంది. అనునిత్యం రైతులు, ప్రజలు ఈ మార్గం ద్వారానే ప్రయాణిస్తూ ఉంటారు. రైతులు పండించిన పంటలు ఖమ్మం మార్కెట్‌కు తీసుకెళ్లాలంటే సమీపంలోని 20 గిరిజన గ్రామాల రైతులు ఈ రహదారి ద్వారానే రాకపోకలు కొనసాగిస్తూ ఉంటారు. ఇకపోతే మొట్లగూడెం సమీపంలో రైల్వే అండర్ బ్రిడ్జి పరిస్థితి దమనీయంగా మారింది. మామూలు వర్షం కురిస్తేనే 3 అడుగుల వరద నీరు అండర్ బ్రిడ్జిలో నిల్వ ఉంటూ వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉంటుంది. రైల్వే అధికారులు అండర్ బ్రిడ్జి ఏర్పాటుచేసారుగానీ నీరు వెళ్లే మార్గం సక్రమంగా లేకపోవడంతో వర్షాకాలం ఐదారు అడుగుల వరదనీరు అండర్ బ్రిడ్జి కిందకు చేరి రైతులు, వాహనాల రాకపోకలు నిలిచిపోతాయి. బిటి రహదారి విషయమై ఈ ప్రాంత ప్రజలు ఎన్నో మార్లు ప్రజాప్రతినిధులుకు, జిల్లా అధికారులకు విజ్ఞప్తులు చేసినా పట్టించుకునే



నాధుడే కరువయ్యాడు. మొట్ల గూడెం గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ఆదివాసీల ప్రాంతమైన ఈ రహదారి మార్గానికి బిటి నిర్మాణం చేపట్టాలని అధికారులకు విన్నవించినా ఎవరూ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేసారు వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ రహదారి విషయంలో ఈ ప్రాంత ప్రజల పరిస్థితిని అర్ధం చేసుకుని నిదులు మంజూరి అయ్యేలా చూడాలని కోరారు.




## మండలంలో విజయాభాయి పర్యటన



**కారేపల్లి, ప్రభాతవార్త, మే 8**

సింగరేణి మండలం పాటిమీద గుంపు, బాజుమల్లాయిగూడెం, నానునగర్ తండా చింతల్‌తండా గ్రామాల్లో సోమవారం పొంగులేటి శ్రీనివాసరెడ్డి వర్గానికి చెందిన వైరా నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్ధి బానోతు విజయాబాయి విస్తృతంగా పర్యటించారు. ఇటీవల మృతి చెందిన పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్ధిక సహాయాన్ని అందజేసారు. అదేవిధంగా ఈర్యానాయక్ తండాలో బానోతు క్రైక చిట్టిబాబుల కుమారుడు వివాహ మహోత్సవానికి పొంగులేటి క్యాంపు ఆఫీసు ఇంచార్జి తుంబూరి దయాకర్‌రెడ్డి, బానోతు విజయాబాయిలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాలలో పొంగులేటి వర్గీయులు ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, ఎండి హనీఫ్, భూక్యా మాన్‌సింగ్, నున్నం కాంతయ్య, అజ్మీర మంగు, బానోతు రవీందర్, గుగులోతు సంతోష్, మాదారం సర్పంచ్ అజ్మీర నరేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి ఆదర్శంగా నిలిచిన రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పధకాలు

**వైరా, మే08,ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పధకాలు దేశంలో ఆదర్శంగా నిలిచాయని ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ అన్నారు. వైరాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిరుపేద లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే రాములునాయక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాములునాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పధకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయని, సంక్షేమ పధకాలు దేశవ్యాప్తంగా అమలు చేసేందుకు బిఆర్ఎస్ పార్టీని స్థాపించారని, 75 సంవత్సరాల పాలకుల పరిపాలనలో తెలంగాణ రాష్ట్రం వెనుకబడిందని, ముఖ్యమంత్రి కెసిఆర్ ఉద్యమాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. కెసిఆర్ పోరాటాలను చూసి భారతదేశం ప్రజలు కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. కెసిఆర్‌కు ప్రధాన పదవి దగ్గరలోనే ఉందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పధకాలు పక్క



రాష్ట్రాలు కాపీ కొడుతున్నాయని, రాష్ట్ర అభివృద్ధిపై పరిపాలన కొనసాగించేందుకు అద్భుతమైన సచివాలయాన్ని భారత రాజ్యాంగంలో అన్ని వర్గాలకు చట్టాలను అమలు చేసిన బిఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించారని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రధాని మోడీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా నికిత జన్మదిన వేడుక



**వైరా, మే08,ప్రభాతవార్త:**

వైరాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి ఫణితి సురేష్ కుమార్తె నికిత జన్మదిన వేడుక వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ సమక్షంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నికిత పుట్టినరోజు కేక్‌ను కట్ చేసి నికితకు జన్మదిన శుభాకాంక్షలు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేరాములునాయక్ మాట్లాడుతూ నికిత ఉత్తమంగా చదివి ఉన్నతంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైరా ఏఎంసి చైర్మన్ బిడికె.రత్నం, టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పసుపులేటి మోహన్‌రావు, మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మద్దెల రవి, దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, మచ్చా వెంకటేశ్వరరావు(బుజ్జి), మహిళా విభాగం అధ్యక్షురాలు నక్కుబాయి, ఏదునూరి శ్రీను, మరికంటి శివగౌడ్, కర్నాటి హనుమంతరావు, 8వ వార్డు ఇంచార్జి నందిగామ మనోహర్, 7వ వారునడ ఇంచార్జి ఫణితి సురేష్, 4వ వార్డు ఇంచార్జి మున్సిపాల్ కోఆప్షన్ సభ్యులు షేక్ బీబా తదితరులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ నాయకుల ఆరోపణలు ఖండించిన సిపియం

**కురవి, మే8, ప్రభాతవార్త**

మేడే వారోత్సవాల్లో భాగంగా సిపియం ఆధ్వర్యంలో జరిగిన భారీ ర్యాలీ, సభకు హాజరైన ప్రజలను చూసి ఓర్వలేక బిఆర్ఎస్ నాయకులు సిపియం పార్టీపై అసత్య ఆరోపణలు చేస్తూ రాజకీయవబ్బం గడుపుకుంటున్నారని నాళం వెంకన్న, ఎస్‌కె మల్సూర్, మనోహర్, కృష్ణలు అన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ.. సిపియం పార్టీ ఆధ్వర్యంలో రాజోలు గ్రామానికి చెందిన నిరుపేదలు మానుకోటలో గుడిసెలు వేసుకున్నారని, గ్రామంలో మేడే కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొంటే ఓర్వలేని బిఆర్ఎస్ నాయకులు తమ పట్టు ఎక్కడ కోల్పోతామో అని ఉలిక్కపడి సిపియం పార్టీ నాయకులపై బురదచల్లే కార్యక్రమాలు మానుకోవాలని హెచ్చరించారు. ఇంటి స్థలాలకు డబ్బులు వసూలు చేసే సంస్కృతి బిఆర్ఎస్ నాయకులకు ఉందని రాబోయే కాలంలో వారికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు.

## పేద విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

**మహబూబాబాద్ నెహ్రుసెంటర్, మే8, ప్రభాతవార్త**

గ్లోబల్‌పీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్య బాలునాయక్ హరిదాస్‌తండా గ్రామంలోని బాలుతండాలో సోమవారం పేద విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు, పలుకలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చాలామంది పేద విద్యార్థులు పేదరికంలో ఉండి ఉన్నత చదువులు చదువలేకపోతున్నారని వారి శ్రేయస్సుకై గ్లోబల్‌పీస్ ఫౌండేషన్ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఆయన వెంట భూక్య రాంబాబునాయక్, సురేష్, అజయ్‌నాయక్, అరవింద్, సౌమ్య, భార్గవి, భరత్ పాల్గొన్నారు.

## కంటివెలుగు దేశానికే ఆదర్శం

**మరిపెడ, మే8, ప్రభాతవార్త**

కంటివెలుగు కార్యక్రమం యావత దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అన్నారు. సోమ వారం లచ్చతండా గ్రామంలో కంటివెలుగు ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. 18సంవత్సరాలు నిండిన వారందరు కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికి వైద్యపరీక్షలు నిర్వహించి కళ్లద్దాలు, అవసరమైన వారికి ఆపరేషన్‌లు ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు, మాజీ ఎంపిపి గుగులోతు వెంకన్న, సర్పంచ్‌లు, వార్డుమెంబర్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

### ధరల పెరుగుదలకు అనుగుణంగా కూలీ రేట్లు పెంచాలి

**మరిపెడ, మే8, ప్రభాతవార్త**

జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే చర్యలను కేంద్ర బిజెపి ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బానాల రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం గాలివారిగూడెంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను పరిశీలించి కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు.కేంద్ర బిజెపి ప్రభుత్వం బడ్జెట్‌లో ఉపాధిహామీ పథకానికి గత బడ్జెట్ కంటే 30వేల కోట్లు తగ్గించి కూలీల నోట్లో మట్టికొట్టారని మండిపడ్డారు. పనిచేసిన కూలీలకు వారం వారం కూలీ డబ్బులు చెల్లించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా రోజుకూలీ రూ.600 ఇవ్వాలని, పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కూలీలు సోమయ్య, మహేష్, చంద్రయ్య పాల్గొన్నారు.

## తక్షణమే ధాన్యం కొనుగోలు చేయాలి

**గార్ల, మే8 ప్రభాతవార్త:**

చేతికందిన వరిధాన్యంను మార్కెట్‌కు తెచ్చి రోజులు గడుస్తున్నా సంబధిత అధికారులు కొనుగోలు చేయడంలేదని తక్షణమే ధాన్యం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని అఖిల భారత రైతుకూలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జడ సత్యనారాయణ డిమాండ్ చేశారు. ధాన్యం కొను గోలు చేపట్టాలని సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ఏ అకాల ఈదురుగాలులు, వడగండ్లవానలతో రైతులు తీవ్రంగా పంటనష్టపోయారన్నారు. నష్టపోయిన రైతుకు ఎకరాకు 10వేలు నష్టంపరిహారం చెల్లిస్తామని ప్రకటించి నెలరోజులు దాటినా కార్యరూపందాల్చడం లేదని విమర్శించారు.

## కార్యదర్శులు విధుల్లో చేరకుంటే సర్వీస్ నుండి తొలగిస్తాం

తల్లాడ, మే 8, ప్రభాతవార్త

పంచాయితీ రాజ్ ప్రిన్సిపల్ సెక్రటరి ఆదేశాల మేరకు సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయితీ కార్యదర్శులు మంగళవారం సాయంత్రం వరకు విధుల్లో చేరకుంటే సర్వీస్ నుండి తొలగించడం జరుగుతుందని ఎంపిడిఓ బి. రవీంద్రారెడ్డి తెలిపారు. అయితే గత పది రోజుల నుండి జూనియర్ పంచాయితీ కార్యదర్శులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేస్తుండగా ప్రభుత్వం ముందుగా చర్చలు జరపకుండా విధుల్లో చేరితే సమస్యలు పరిష్కరిస్తామని చెప్పటంతో పంచాయితీ కార్యదర్శులు సమ్మెకే మొగ్గుచూపటంతో ప్రభుత్వం పంచాయితీ కార్యదర్శులపై కన్నెర్రజేసేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. పంచాయితీ కార్యదర్శులు విధుల్లో చేరి నాలుగు సంవత్సరాలు పూర్తైన రెగ్యులర్ చేయకపోవడంతో నిరవధిక సమ్మెకు సిద్ధమైన కార్యదర్శులు ఏ నిర్ణయం తీసుకుంటారో మంగళవారం తేలనుంది.



## ధాన్యం కొనుగోలుపై మంత్రి కమలాకర్‌తో చర్చించిన ఎమ్మెల్యే సండ్ర

### జిల్లాలో ధాన్యం కొనుగోలుకు సివిల్ సప్లయ్‌కి ఆదేశాలిచ్చిన మంత్రి





సత్తుపల్లి, మే 8, ప్రభాతవార్త:

ధాన్యం కొనుగోలుపై సివిల్ సప్లయ్‌శాఖ మంత్రి గంగుల కమలాకర్, సివిల్ సప్లయ్ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, పాలేరు శాసన సభ్యులు కందాల ఉపేందర్‌రెడ్డిలు పాల్గొన్నారు.. సోమవారం హైదరాబాదులోని సచివాలయ ఛాంబర్‌లో సివిల్ సప్లయ్‌శాఖ మంత్రి గంగుల కమలాకర్ ఆధ్వర్యంలో సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ రవీందర్ సింగ్, పౌర సరఫరాల కమిషన్ అనీల్ కుమార్, సంస్థ జిఎం రాజారెడ్డి, ఇతర ఉన్నతాధికారులు, సివిల్ సప్లయ్ శాఖ అధికారులు నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే సండ్ర, పాలేరు శాసన సభ్యులు ఉపేందర్‌రెడ్డిలు పాల్గొనడం జరిగింది సత్వర ధాన్యం కొనుగోలు ఏర్పాట్ల సమావేశంలో అధికారులతో సమీక్షించారు. ప్రభుత్వం గోదాములలో ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసుకుందని, దిగుమతి చేసి రైతుల ఎకౌంట్లలో తగు నగదు జమ చేసే విధంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాలోని మిల్లులకు మించి ధాన్యం ఉండటంతో ఇతర జిల్లాలలోని మిల్లులకు ధాన్యం కేటాయించేలా నిర్ణయించినట్లు తెలిపారు. సిఎం కేసీఆర్ ఆదేశాలతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని, వర్షాలతో తడిసిన ధాన్యం కొనుగోలు చేసేందుకు వీలుగా బయిల్డ్ చేయడానికి జిల్లాకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసి రైతులను రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ఈ సమావేశంలో సివిల్ సప్లయ్ అధికారులతో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, కందాల ఉపేందర్‌రెడ్డి, రాజ్య సభ సభ్యులు వద్ది రాజు రవిచంద్ర, సమీక్ష అనంతరం ఖమ్మం జిల్లాలో ధాన్యం కొనుగోలుకు గోదాములను అద్దెకు తీసుకొని ధాన్యాన్ని దిగుమతి చేసుకొని రైతులకు వెంటనే నగదును చెల్లించాలని జిల్లా కలెక్టర్‌కు మంత్రి గంగుల కమాలకర్ జీవో జారీ చేసినట్లుఎమ్మెల్యే సండ్ర తెలిపారు. .

# న్యాయవాదుల సహకారం అవసరం

హుజూర్‌నగర్‌టౌన్ మే 8 ప్రభాతవార్త

విధి నిర్వహణలో తనకు న్యాయవాదుల సహకారం చాలా అవసరమని అందుకు న్యాయవాదులు తనకు సహకరించాలని నూతనంగా బాధ్యతలు చేపట్టిన జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ న్యాయవాదులను కోరారు. సోమవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణంలో నూతన న్యాయమూర్తికి జరిగిన స్వాగత, పరిచయకార్యక్రమంలో ఆయన న్యాయవాదులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రస్తుతం జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 8 వేలకు పైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, అట్టి కేసుల పెండింగ్ భారాన్ని తగ్గించడానికి తనతో న్యాయవాదులు సహకరించాలని కోరారు. తనకు ఉన్న చట్టపరిధిలోని పరిమితులకు లోబడి తను న్యాయవాదులకు పూర్తిగా సహకరిస్తానని



ఆయన హామీ ఇచ్చారు. సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్ మాట్లాడుతూ న్యాయపీఠానికి, న్యాయవాదుల సంఘానికి మధ్య సత్సంబంధాలు ఉన్నప్పుడే న్యాయస్థానంలో కార్యకలాపాలు సక్రమంగా జరుగుతాయని తద్వారా సత్ఫలితాలు కలుగుతాయన్నారు. అటువంటి మంచి సంబంధాలను కొనసాగించడానికి తమతో న్యాయవాదులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. అంతకుముందు న్యాయవాదులు జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్‌ను, సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్‌ను శాలువాలు, పూలమాలలు, బొకేలతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సాముల రాంరెడ్డి, జక్కులనాగేశ్వరరావు, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, చనగాని యాదగిరి, విజికె.మూర్తి, చల్లా కృష్ణయ్య, నట్టె సత్యనారాయణ, మాధవరెడ్డి, వట్టికూటి అంజయ్య, రమణారెడ్డి, కమతం నాగార్జున, క్రాంతికుమార్, కొట్టు సురేష్,కోలా రమాదేవి, సుంకరి ప్రదీప్తి, పాలేటి శ్రీనివాసరావు, పిడమర్తి చంద్రయ్య, మామిడి వెంకయ్య, సైదా హుస్సేన్, వీరయ్య, నరేష్, నగేష్, జక్కుల వీరయ్య, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీస్వయంభు శివలింగమునకు ఘనంగా రుద్రాభిషేకములు

మేళ్ళచెరువు మే 8 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం సందర్భంగా స్వయంభు శివలింగమునకు మహన్యాస పూర్వకరుద్రాభిషేకములు, పంచామృతాభిషేకములు, అమ్మవారికి కుంకుమార్చనలు, సప్తహారతులు, సంకష్టహర చతుర్థి సందర్భంగా గణపతిస్వామివారికి సహస్రనామ అర్చనలు, అన్నప్రసాద వితరణ,



విశేషపూజలు, గుడిసేవలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక వెంకటేశ్వరశర్మ, శివ విష్ణువర్ధ నశర్మ, శివధనుంజయ శర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




## విధుల్లో చేరకపోతే తొలగిస్తాం

కల్లూరు, మే 8, ప్రభాతవార్త



జూనియర్ పంచాయితీ కార్యదర్శులు గత కొద్ది రోజులుగా క్రమబద్ధీకరించాలని సమ్మె చేస్తుండటంతో ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో వెంటనే విధుల్లో చేరాలని కార్యదర్శులకు ప్రభుత్వం హెచ్చరికలు జారీచేసిందని ఎంపిడిఓ బి. రవికుమార్ తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మంగళవారం సాయంత్రం కల్లా వెంటనే విధుల్లో చేరాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు పంచాయితీ రాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ ద్వారా ఆదేశాలు జారీ అయినట్లు పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శులు త్వరితగతిన విధుల్లో చేరాలని పేర్కొన్నారు. ఇప్పటికే గ్రామపంచాయితీలలో పాలన కుంటుపడిందని, మరణ, జనన ధృవీకరణ పత్రములు, పారిశుద్ధ్యం, పరిపాలన సౌలభ్యం కుంటుపడిందన్నారు. ఈ ఆదేశాలను ఆయా కార్యదర్శులకు మెస్సేజ్‌ల ద్వారా, వాట్సాప్‌ల ద్వారా, పత్రికల ద్వారా పంపించడం జరుగుతుందని ఎంపిడిఓ తెలిపారు. కనుక ప్రభుత్వ ఆదేశాల మేరకు విధుల్లో చేరకపోతే తదుపరి చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు.

## 58, 59 జీవో దరఖాస్తులకు తేదీ పొడిగింపు

కల్లూరు, మే 8, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 58, 59 జీఓ ప్రకారం ఇళ్ళ స్థలాలకు హక్కు పత్రాలను పొందేందుకు ఈ నెల 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు ఆర్డీఓ సీహెచ్. సూర్యనారాయణ సోమవారం తెలిపారు. గతంలో 58, 59 జీవోలో దరఖాస్తులు చేసుకుని తిరస్కరణకు గురైన దరఖాస్తుదారులు కూడా మళ్ళీ దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. కటాఫ్ తేది 2020 జూన్ నుంచి అర్హులని పేర్కొన్నారు. ఆధార్, ఇంటి పన్ను చెల్లింపు రశీదు, కరెంట్ బిల్లు, ఏదైనా ఒకటి ఆధారం ఉంటే అర్హులని పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని కల్లూరు, తల్లాడ, పెనుబల్లి, సత్తుపల్లి, వేంసూరు మండలాలకు సంబంధించిన పేద, నిరుపేద లబ్ధిదారులైన అర్హులందరూ దరఖాస్తులు చేసుకోవచ్చని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వివరించారు.

## ఉపాధి హామీ పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి



పెనుబల్లి, మే 8, ప్రభాతవార్త

ఉపాధి హామీ పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మండాలపాడు గ్రామంలో ఉపాధి హామి పని ప్రదేశాలను సర్వే నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ ఉపాధి హామీ పనిచేసే వారికి 200 రోజులు పనిదినాలు కల్పిస్తూ, రోజు కూలి రూ. 600/-లు చెల్లించాలని, రెండు పూటలా పని పద్ధతి రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు గాయం తిరుపతిరావు మాట్లాడుతూ బడ్జెట్‌లో నిధులు తగ్గించడమే కాక రెండు పూటలా పని విధానం, పని ప్రదేశాలలో సౌకర్యం లేకుండా చేసిన పనికి స్లే స్లిప్పులు ఇవ్వకపోగా, బిల్లులు చెల్లించకుండా పని నుండి పేదలను దూరం చేసే పద్ధతి అవలంబిస్తుందని అన్నారు. ఉపాధి కూలీలకు 200 దినాలు కల్పించి రోజు కూలి రూ. 600/-లు చెల్లించాలని, రెండు పూటలా పని పద్ధతిని వెంటనే రద్దుపరచాలని ఆయన డిమాండ్ చేశారు. లేని యెడల రాబోయే రోజుల్లో ఉపాధి కూలీలను ఐక్యపరచి ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ మేట్లు, కూలీలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవాలని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:
వరంగల్ జిల్లాలో ఇటీవల కురిసిన అకాల వడగండ్ల వానతో రైతులు తడిసిన ధాన్యంతో దిక్కు తోచని స్థితిలో ఉన్నారు. ముఖ్యంగా తడిసిన వరి, మొక్కజొన్న మిర్చి పంటలకు మద్దతు ధర ప్రకటించి ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్యకు లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు అజ్మీర వెంకట్ మాట్లాడుతూ దేశానికి అన్నంపెట్టే రైతన్న పండించిన పంటలు వరి మొక్కజొన్న, మిర్చి, పంటలు రాళ్ల వర్షం పడటంతో తీవ్రంగా నష్టపోవడం జరిగిందని రైతుల కళ్లలో కన్నీళ్లు తప్ప ఎలాంటి లాభం లేకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ తక్షణమే ధాన్యాన్ని కొనుగోలు చేసి మద్దతు ప్రకటించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని గ్రామాల్లో ఐకెపి సెంటర్లను తెరిచి ధాన్యాలను కొనుగోలు చేసి తగిన మద్దతు ధర



ప్రకటించకపోతే రైతులను సమీకరించి ప్రభుత్వంపై పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పిహెచ్ జిల్లా నాయకులు మాలోతు వెంకన్న రవి, నాయక్, సురేష్‌నాయక్, కృష్ణమూర్తి మహేందర్‌నాయక్, పాల్గొన్నారు.

## మాల దారణలతో హిందూ ధర్మం రక్షంచ బడుతుంది

### మాలదారణలు దైవానికి చేరువయ్యే మార్గాలు
### వరంగల్ తూర్పు బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్



వరంగల్ ప్రభాతవార్త మే 08:
మాల దారణలతో దైవనికి దగ్గర కావడమే కాకుండా హిందూ ధర్మం రక్షంచ బడుతుందని వరంగల్ తూర్పు బిజెపి కంటెస్టెడ్ కుసుమ సతీష్ అన్నారు. సోమవారం బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్ రెడ్డి తన నివాసంలో శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి మహా అభిషేకం, భజన, మహాన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ మహా అభిషేక, అన్నదాన వేడుకకు జిల్లా నలువైపుల నుండి సుమారు 2 వేల పైచిలుకు ఆంజనేయ స్వామి మాలధారులు పాల్గొని అత్యంత భక్తి శ్రద్ధలతో పూజ, అభిషేక, భజన కార్యక్రమాలు నిర్యహించి అన్న ప్రసాదాలు స్వీకరించారు. ఈ వేడుకలకు మాజీ మేయర్ రాజేశ్వర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు వన్నాల శ్రీరాములు, జైపాల్, బిజెపి సినియర్ నాయకులు ఎర్రబెల్లి ప్రధీస్ రావు, 59వ డివిజన్ కార్పొరేటర్ గుజ్జుల వసంత మహేందర్ రెడ్డి, 2వ డివిజన్ కార్పొరేటర్ రవి డివిజన్ కార్పొరేటర్ గుజ్జుల వసంత మహేందర్ రెడ్డి, 2వ డివిజన్ కార్పొరేటర్ రవి నాయక్, సీనియర్ నాయకులు బైరీ శ్రావణ్, మాజీ కార్పొరేటర్ మిద్దె బాబు, సర్పంచ్ శ్రీరాం రెడ్డి తదితరులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 12న హనుమకొండకు సీఎం కేసిఆర్..?

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:
ఈ నెల 12న సీఎం కేసిఆర్ హనుమకొండకు రానున్నట్లు తెలిసింది. మడికొండలోని సత్యసాయి కన్వేన్షన్‌లో రాష్ట్ర రైతు విమోచన కార్పొరేషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్‌రావు కుమారుని వివాహానికి బిఆర్ఎస్ చీఫ్, సీఎం కేసిఆర్ హాజరుకానున్నారని ఆ పార్టీ నాయకులు చెబుతున్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ ఇల్లాకు చెందిన కలెక్టర్‌లు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులతో ఉమ్మడి జిల్లాల అభివృద్ధి సమీక్ష సమావేశం ఏర్పాటు చేసినట్లు చెబుతున్నారు.

## నేరాలపై షీ టిమ్ అవగాహనా సదస్సు






..షీ టీమ్ ఎస్ ఐ విద్యాసాగర్
వరంగల్ క్రైం ప్రభాతవార్త మే 08:
నేరాలు అఘాయిత్యాట పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని వరంగల్ షీ టీమ్ సబ్ ఇన్స్పెక్టర్ కంచి విద్యాసాగర్ అన్నారు. మాస్టర్‌జి డీగ్రీ అండ్ పీజీ కాలేజీ హంటర్ రోడ్, హన్మకొండలో దాదాపుగా 300 మంది విద్యార్థులకు సైబర్ నేరాలు, మహిళలపై అత్యాచారాలుపై అయన మాట్లాడుతూ విద్యార్థులు ఈవ్ టీజింగ్ ర్యాగింగ్ పై అవగాహన పెంచుకోవాలని అన్నారు. అమ్మాయిలు ఫేస్ బుక్, ఇన్ స్టాగ్రామ్ లాంటి పోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని, సైబర్ నేరాలుపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. వాద్యార్థులు ఎవరి నుండైన ఇబ్బందులకు గురైనప్పుడు, ఎవరైనా అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించినట్లైతే ధైర్యంగా షీ టీమ్ వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. షీ టీమ్ మొబైల్ నంబర్స్ సి.పి.వాట్సాప్ నంబర్ 8712685257, సీఐ వాట్సాప్ నంబర్ 8712685270 కి పిర్యాదు చేసిన వివరాలను గోప్యంగా ఉంచి నేరస్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి చర్య తీసుకుంటామని అన్నారు. విద్యార్థులు సమస్యలు ఎదురైనప్పుడు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, లెక్చరర్ లతో పంచుకోవాలని, అలా పంచుకోవడం ద్వారా నేరాలను ప్రాథమిక దశలో నివారించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ డా.బి ప్రోలారం డైరెక్టర్ ఆచ్యుత్ రాజ్, షీ టీమ్ హెడ్ బిచన నీయక్, కానిస్టేబుల్ వంశీకృష్ణ, లెక్చరర్స్ సూర్యనారాయణ ధనలక్ష్మి తదితరులు హాజరయ్యారు.

## యు.సి.సి.ఆర్.ఐ ఆధ్వర్యంలో మేడే వారోత్సవాలు

### కార్మికుల పై పెత్తందారీ వ్యవస్థ తీరు మారాలి
### కార్మికుల ఏకమై ముందుకు నడువాలి
### ఐటీ పని గంపలను తగ్గించాలని డిమాండ్
### రాష్ట్ర కార్యదర్శి వెంకటాద్రి

వేలేరు ప్రభాతవార్త మే 08:
కార్మిక వారోత్సవాల్లో భాగంగా మనుమకొండ జిల్లా వేలేరు మండలంలోని కన్నారం గ్రామంలో యు.సి.సి.ఆర్.ఐ.ఎం.ఎల్ పార్టీ కార్యాలయాన్ని గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ జోయిన వెంకటాద్రి ప్రారంభించగా,సంఘ రాష్ట్ర సహాయ కార్యదర్శి కోల్పోయిన ముత్తయ్య జిండా ఆవిష్కరణ చేశారు. ఈ సమావేశం ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ హనుమకొండ జిల్లా అధ్యక్షులు మార్క వెంకన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చేసిన పోరాటంలో కార్మికుల పనిగంటలు తగ్గించాలని చికాగో నగరంలో చేసిన పోరాటంలో ఎంతో మంది కార్మికులు చిందిన రక్తమే ఏరులై పారి ఎర్రజెండా అయి ప్రపంచ నలుమూలల పుట్టుకొచ్చిందిని తెలియజేశారు. భూసామ్య, పెట్టుబడిదారుల వ్యవస్థ, బూర్జువ వ్యవస్థలల్లో కార్మికులు నలిగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులను బానిరసలుగా చూడటం మానేసి మనలాంటి మనుషులేనని ఐటీ రంగాల్లో ఉద్యోగులను ఆయా సంస్థలు ఓవర్ టైం డ్యూటి చేపించి ఉద్యోగుల ఆరోగ్య క్షీణతకు విముక్తి పొందే వరకు ఉద్యోగులకు వెన్నంటే ఉంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ రంగాను ప్రైవేటీకరణ చేస్తూ కార్మికుల పొట్ట కొట్టే ప్రయత్నంలో ప్రభుత్వాలు నడుచుకుంటున్నాయని తెలియజేశారు. దేశ ప్రజల కార్మికుల సమస్మలపై ఎప్పటికీ పోరాడుతూనే ఉంటామని ఇట్టి



పోరాటానికి సరైన మార్గం కామ్రేడ్ దేవులపల్లి వెంకటేశ్వరరావు, టి నాగిరెడ్డి ఏర్పాటుచేసిన నడిపిన తెలంగాణ సాయధ పోరాట మార్గమే సరైనదని దీన్ని ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా ప్రతీ కార్మికులు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ ఓపిడిఆర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ దండా లింగయ్య, గ్రామీణ పేదల సంఘం ప్రతీ కార్మికులు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాస్వామ్య హక్కల పరిరక్షణ సంస్థ ఓపిడిఆర్ రాష్ట్ర కార్యవర్గ సబ్యులు కామ్రేడ్ దండా లింగయ్య, గ్రామీణ పేదల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కర్యదర్శి కామ్రేడ్ మొగిలిచర్ల వీరస్వామి, హనుమకొండ ప్రజాస్వామ్య హక్కుల పరి రక్షణ సంస్థ ఉమ్మడి వరంగల్ జిల్లా గ్రామీణ పేదల సంఘం జిల్లా అద్యక్షులు కామ్రేడ్ పొన్నాల సమ్మయ్య, ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ ప్రధాన కార్యదర్శి కమ్రేడ్ కల్తీ లెనిన్, నవోదయ కళాకారులు బాలకృష్ణ, చంద్రమోహన్, సత్యనారాయణ, పాపారావు, గ్రామంలోని ప్రజలు, మహిళల పాల్గోన్నారు.

## రాజ్యాధికారం కొట్లాడితేనే వస్తుంది

### రాజ్యాధికారం ఎవ్వడు ఇవ్వడూ మనమే సాధిచుకోవాలి
### బీసీలు ఏకీకృతం కావాల్సిన సమయం ఆసన్నమైంది
### అల్లం నాగరాజు ప్రముఖ న్యాయవాది

వరంగల్ ప్రభాతవార్త మే 08:
బీజీలు ఏకాతాటిపైకి వస్తే త్యరలోనే తెలంగాణ రాష్ట్రంలో రాజ్యమేలడం సాధ్యం అవుతుందని బిసి నాయకులు ప్రముఖ న్యాయవాది అల్లం నాగరాజు అన్నారు. మే 10న వరంగల్ ఐక్య వేదిక సమావేశానికి ఉమ్మడి జిల్లా నుండి బీసీలు అధిక సంఖ్యలో పాల్గొని తమదైన ఆలోచనలు అభి ప్రాయాలను సూచించాలని కోరారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి వర్యులు బిజెపి హుజురాబాద్ శాసనసభ్యులు ఈటెల రాజేందర్ పాల్గొంటారని తెలిపారు. స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు గడుస్తున్న భారతదేశాన్ని నడిపే మూల స్తంభాలైన న్యాయ వ్యవస్థ, మీడియా, అధికార వ్యవస్థ, చట్టసభలో బీసీలకు ప్రాతినిధ్యం నేలికీ అరకొరగానే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధంగా అగ్రవర్గాల చేతిలో ఉన్న ప్రస్తుత వ్యవస్థలో ప్రక్షాళన చేపట్టినప్పుడే అట్టడుగు వర్గాలకు న్యాయం చేకూరుతుందన్నారు. ప్రస్తుత వ్యవస్థను ప్రక్షాళన చేయాలంటే బీసీలు, అణగారిన వర్గాలు తమ చేతిలో ఉన్న ఓటు ద్వారానే అధికారాన్ని చేజట్టి మిగతా వ్యవస్థలను ప్రభావితం చేయాలనీ చేయగలుగుతామని అన్నారు. ఈ కార్యక్రమానికి స్వచ్ఛందంగా పాల్గొని



విజయవంతం చేయాలనీ విజ్ఞప్తి చేశారు.

## మక్కల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అరూరి

హాసన్‌పర్తి ప్రభాతవార్త మే 08:
గ్రేటర్ వరంగల్ 2వ డి వంగపహడ్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మక్కల కొనుగోలు కేంద్రాన్ని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్న పేట ఎమ్మెల్యే అరూరి రమేష్ సోమవారం ప్రారంభించారు. మార్క్ ఫెడ్ ద్వారా ప్రభుత్వమే మద్దతు ధర చెల్లించి మక్కల కొనుగోలు చేస్తుందని దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక



# అవి ముమ్మాటికి రాముడి భూములే..

**-వాటిపై సర్వహక్కులు భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానానివే ..**
**-తక్షణమే ఆక్రమణలు తొలగించి దేవస్థానానికి స్వాధీనం చేయండి**
**-అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్ శివశ్రీనివాస్**





**భద్రాచలం, ప్రభాతవార్త :**
ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం పురుషోత్తపట్నం గ్రామంలో ఉన్న భూములు ముమ్మాటికి భద్రాద్రి దేవస్థానంకు చెందినవేనని జిల్లా జాయింట్ కలెక్టర్ శివ శ్రీనివాస్ స్పష్టం చేశారు. సోమవారం ఎటపాక తహసిల్దార్ కార్యాల యంలో దేవస్థానం అధికారులతోను, దేవస్థానం భూములలో వ్యవసాయం నిర్వహిస్తున్న రైతులతోను జరిగిన సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శివ శ్రీనివాస్ మాట్లాడుతూ .. రామయ్య భూములపై హైకోర్టు ఇచ్చిన ఆదేశాల నేపధ్యంలో ఆక్రమణలో ఉన్న భూములు దేవస్థానంకు అప్పగించాల్సి ందేనని అన్నారు. దేవస్థానం భూమిని వాడుకుని నష్టపరినందుకు నష్టపరిహారం గత కొన్నేల్లుగా చెల్లించడం లేదని ఆక్రమంలో ఉన్నవారు దాని తప్పనిసరిగా చెల్లించాల్సి ందేనని పేర్కొన్నారు. భద్రాద్రి దేవస్థాణం 899.50 ఎకరాల భూమి పురుషోత్తపట్నంలో ఉందని కోర్టు ఉత్తర్వుల నేపధ్యంలో ఆ భూమిని తమకు అప్పగించాల్సి ఉంటుందని భద్రాచలం శ్రీసీతారామ చంద్ర స్వామివారి దేవస్థానం ఈవో ఎల్.రమాదేవీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ.. 110 ఎకరాల్లో శ్రీగోకులం నిర్మా ణం చేపడుతున్న సమయంలో స్థానికులు కొందరు పలుమార్లు దాడులు చేయడం మద్యం త్రాగి సీసాలు ధ్వంసం చేసిన ఘటనలు ఉన్నాయ న్నారు. హై కోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో ఇటీవల అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్‌ను కలిశామన్నారు. ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జేసీ శివ శ్రీనివాస్ సమావేశం నిర్వహించడం జరిగిందని, వారం రోజుల్లో కలెక్టర్ సుమిత్‌కుమార్ సైతం పురుషోత్తపట్నం వాసులతో సమావేశం అయ్యే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. రామయ్య భూముల్లో అభివృద్ధి పనులను చేపట్టుకునేందుకు దేవస్థానంకు పూర్తి హక్కులు ఉన్నాయని వాటిని అడ్డుకునే హక్కు పురుషోత్తపట్నం వాసులకు లేదని జేసీ తెలిపారు. ఒకవేళ ఎటువంటి అనుమతులు లేకుండా పురుషోత్తట్నం వాసులు అక్రమ నిర్మాణాలు చేపడితే వాటిని అడ్డుకునే హక్కు దేవస్థానం అధికారులకు ఉందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో దేవస్థానం ఈవో ఎల్.రమాదేవీతో పాటు ఏఈవోలు శ్రవణ్ కుమార్, భవాని రామకృష్ణారావు, పర్య వేక్షకులు కత్తి శ్రీనివాస్, ప్రధాన అర్చకులు పొడిచేటి సీతారామానుజాచార్యులు, వైదిక పరిపాలన సిబ్బంది పాల్గొన్నారు.

## పెట్రోలు పంపులు సక్రమంగా నడిచేలా జీసీసీ అధికారులు శ్రద్ధ వహించాలి

**-ఐటిడిఎ పీవో గౌతమ్‌పోట్రు**



**భద్రాచలం, ప్రభాతవార్త :**
గిరిజన గ్రామాలలో నిరుద్యోగులైన గిరిజన యువతకు ఉపాధి కల్పించి వారి జీవనోపాధి పెంపొందించుకోవడానికి సొసైటీల ద్వారా పెట్రోల్ పంపులు ఏర్పాటు చేయడం జరిగిందని, అవి సక్రమంగా నడిచేలా జీసీసీ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతం పోట్రూ అన్నారు. సోమవారం ఐటీడీఏ కాన్ఫరెన్స్ హాల్లో జీసీసీ డిఎం, మేనేజర్లతో జిసిసి ద్వారా నడపబడుతున్న పెట్రోల్ పంపులు, అటవీ ఫలీఆల సేకరణపై ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిసిసి ద్వారా వివిధ మండలాల్లో నడపబడుతున్న పెట్రోల్ పంపులు నష్టాల్లో కాకుండా 24 గంటలు పనిచేసేలా సంబంధిత సొసైటీ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని లాభాల బాటలో నడిచేలా చూడాలని, పెట్రోల్ పంపులు ద్వారా వచ్చే ఆదాయం మొత్తం ఆ పెట్రోల్ పంపు తరపున బ్యాంకు ఎకౌంటు ఓపెన్ చేసి దాంట్లోనే జమ చేయాలని, సొసైటీ సభ్యుల పేరు మాత్రం ఎక్కడా ఉండకూడదని,, ఆదివాసీ మండలాల్లో జీసీసీ ద్వారా నడుస్తున్న ఏడు పెట్రోల్ పంపులు సక్రమంగా నడవాలని, ప్రజల చేత ఏ ఒక్క ఫిర్యాదు రాకూడదని అన్నారు. మధ్య దళారుల ప్రేమయం లేకుండా గిరిజనులు సేకరించిన అటవీ ఫలాలు నేరుగా జీసీసీకే విక్రయించేలా సంబంధిత జిసిసి మేనేజర్లు గిరిజనులకు అవగాహన కల్పించాలని, ఎక్కడ ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా గిరిజనులు సేకరించిన అటవీ ఫలాలు కొనుగోలు చేసిన వివరాలు రిజిస్టర్‌లో నమోదు చేసి వారికి చెందవలసిన సఫైకము నేరుగా గిరిజనులకే అందాలని ఆయన అన్నారు. సొసైటీ సభ్యులు పెట్రోల్ పంపులను బాధ్యతగా నిర్వహించలేకపోతే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, వారి యొక్క సొసైటీని రద్దు చేయడం జరుగుతుందని, అందుకు జీసీసీ అధికారులు వారికి సూచనలు, సలహాలు ఇస్తూ ఉండాలని అన్నారు. ములకలపల్లిలో నడుస్తున్న పెట్రోల్ పంపుకు సంబంధించి డెప్సిట్ అయిన అకౌంట్ వివరాలు పూర్తి ఆధారాలతో గురువారం నాటికి తనకు అందించాలని, ఏ మాత్రం ఆలస్యం చేసినా సంబంధిత అధికారులపై శాఖ పరమైన చర్యలతో పాటు, వారి వద్ద నుండి నిధులు రికవరీ చేయడం జరుగుతుందని అన్నారు. పెట్రోల్ పంపులు మాత్రం వినియోగదారుల పట్ల సిబ్బంది మర్యాదగా ప్రవర్తించాలని, అందుకు జీసీసీ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకొని పెట్రోల్ పంపులు లాభాలు బాటలో నడిచేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎం జిసిసి విజయ్‌కుమార్, భద్రాచలం, మణుగూరు, దమ్మపేట, ఇల్లందు, పాల్వంచ జిసిసి మేనేజర్లు దేవదాస్, నరసింహారావు, లక్ష్మోజి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## చిన్ననల్లబెల్లి గ్రామంలో వైద్యశిబిరం


**వార్త ప్రభావం...**
**-ఇంటింటి సర్వే నిర్వహించిన పర్ణశాల పీహెచ్‌సీ వైద్యసిబ్బంది**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
దుమ్ముగూడెం మండలం పర్ణశాల పీహెచ్‌సీ వైద్యాధికారి డా.రేణుకారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం చిన్ననల్లబెల్లి గ్రామంలో ప్రత్యేక వైద్యశిభిరం నిర్వహించి రోగులకు చికిత్సలు అందించారు. హడలెత్తిస్తున్న డెంగ్యూ జ్వరాలు అనే శీర్షికను సోమవారం ప్రచురితమైన వార్త కథనానికి స్పందించిన వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది చిన్ననల్లబెల్లి గ్రామంలో ఇంటింటికి సర్వే నిర్వహించి వివరాలు సేకరించారు. డాక్టర్ రేణుకారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్యశిబిరాన్ని నిర్వహించి 42 మందికి సాధారణ రోగాలకు చికిత్సలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ముగ్గురు జ్వర పీడితులకు రక్తపూతలు సేకరించి రక్తపరీక్షల నిమిత్తం టీ -హబ్‌కు పంపనున్నట్లు డా.రేణు కారెడ్డి తెలిపారు. సబ్ యూనిట్ అధికారి టీ.హనుమంతు పీహెచ్‌ఎన్ రామలక్ష్మి, హెచ్.వీ.అనసూర్య ఆధ్వర్యంలో ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్‌లు, ఇంటింటికి తిరిగి నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని నీరు నిల్వ ఉంటే దోమల వ్యాప్తి చెందుతాయని ప్రజలకు వివరించారు.

**-జ్వర పీడితులను పరామర్శించిన ఎంపీడీవో, సర్పంచ్**

సోమవారం వార్త పత్రికలో ప్రచురితమైన హడలెత్తిస్తున్న డెంగ్యూ జ్వరాలు అనే శీర్షికపై స్పందించిన దుమ్ముగూడెం ఎంపీడీవో జీ.ముత్యాలరావు, స్థానిక సర్పంచ్ మిడియం జయ, చిన్ననల్లబెల్లి గ్రామంలో సోమవారం జ్వర పీడిత కుటుంబాలను పరామర్శించారు.

## పనుల్లో నిర్లక్ష్యం వహించి పూర్తి చేయని కాంట్రాక్టర్లపై చర్యలు తప్పవు



**- పనులు పూర్తిచేయని వారిని బ్లాక్‌లిస్టులో పెట్టాలి**
**- హెచ్చరికలు జారీ చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్**

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, మే 8 - ప్రభాతవార్త:**
మన ఊరు మనబడి పనుల్లో నిర్లక్ష్యం వహిం చి పనులు పూర్తి చేయని కాంట్రాక్టర్లపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ హెచ్చ రించారు. సోమవారం ఐడీవోసీ సమావేశ మంది రంలో పాల్వంచ మండలంలోని మన ఊరు మనబడి కింద ఎంపిక చేసిన 24 పాఠశాలల హెచ్‌ఎంలు, కాంట్రాక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... జిల్లా మొత్తం మీద ఒక్క పాఠశాల కూడా పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాని మండలంగా పాల్వంచ ఉందని, ఇటువంటి పరిస్థి తి జిల్లాకు అవమానకరమని అన్నారు. పాఠశా లల్లో జరిగే పనుల్లో కాంట్రాక్టర్ల అలసత్వం, ప్రధానోపాధ్యా యుల బాధ్యతారాహిత్యం కనబడుతున్నట్లు ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తూ పనిచేయని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాల్సిందిగా సంబంధిత ఈఈకి సూచించారు. ఇప్పటి వరకు పాల్వంచ మండలంలో జరిగిన పనుల్లో రూ.1.5 కోట్లకు అంచనాలు రాగా ఒకటే పాయింట్ రెండు కోట్లు విడుదల చేసినట్లుగా తెలిపారు. నిధులకు ఇబ్బంది లేదని, పనులను ఎట్టి పరిస్థితుల్లోను జూన్ మొదటి వారానికల్లా పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్దంగా ఉంచాలని లేనిచో సంబంధిత అధికారులు అందరిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో డీఈవో సోమశేఖరశర్మ, పాల్వంచ మండల ఎంఈవో శ్రీరాంమూర్తి, టీఎస్ఈడబ్ల్యూఐడీసీ ఈఈ నాగశేషు, 24 పాఠశాలల హెచ్‌ఎంలు, కాంట్రాక్టర్లు, ఏఈలు పాల్గొన్నారు.



## భావితరాలకు అద్భుతమైన పట్టణాన్ని అందించడమే లక్ష్యం

**-ప్రభుత్వ విప్,రేగాకాంతారావు**

**మణుగూరు రూరల్,మే 08 ప్రభాతవార్త:**



మణుగూరు పట్టణాన్ని మరింత సుంద్రీకరణ పట్టణంగా తీర్చిదిద్దుకొని భావితరాలకు అద్భుతమైన పట్టణాన్ని అందించడం సాధ్యమవుతుందని తెలంగాణ ప్రభుత్వ విప్,పినపాక శాసన సభ్యులు రేగాకాంతారావు అన్నారు. సోమవారం మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని సురక్షా బస్టాండ్ ఏరియాలో రూ. 37 లక్షల వ్యయంతో జరుగుతున్న సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులను విప్ రేగా మున్సిపల్ అధికారులతో, ప్రజాప్రతి నిధులతో కలిసి పరిశీలించారు. పనుల వివరాలను,పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పతి వార్డులలో అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు వంటి నిర్మాణలతో అభివృద్ధికి రాష్ట్రం నిధులు మంజూ రు చేసిందన్నారు. మంత్రి కేటిఆర్ నేతృత్వంలో రాష్ర్టంలోని మున్సి పాలిటీలను అబివృద్ధి ధేయ్యంగా పని చేయడం జరుగుతుందన్నారు.

పూడికతీత పనులను ప్రారంభించిన విప్ రేగా.. మణుగూరు పైలెట్ కాలనీ గల కాలువల పూడికతీత పనులను విప్ రేగా కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. కాలనీలలో డ్రైనేజీ వరద సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. పట్టణంలోని అన్న వార్డులను కలియతిరిగి పరిశుభ్రత పొదలు పిచ్చి మొక్కల తొలగింపు పనులను పరిశీలించారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం రాజీ పడే ప్రసక్తి లేదన్నారు. మణుగూరు పట్టణాన్ని అన్ని రంగాలో అబివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మున్సిపల్ అదికారులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.